


సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
బుధవారం 5 నవంబరు 2025 పేజీలు 8


## రూ॥ 603 కోట్లతో మహబూబ్‌నగర్..

# భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్ట్

- మురుగు నీటిమార్గాల సమస్యలకు శాశ్వత పరిష్కారం
- నగర అభివృద్ధిలో మైలురాయిగా నిలిచే ప్రాజెక్ట్
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య, మహబూబ్‌నగర్ బ్యూరో:** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కోసం మొత్తం రూ. 603 కోట్ల వ్యయంతో భారీ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన నగర ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యలకు ఇది శాశ్వత పరిష్కారమవుతుందని అన్నారు. శుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణ నిర్మాణం దిశగా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. నేషనల్ హౌసింగ్ బ్యాంకింగ్: 430.32 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా: రూ. 172.68 కోట్లు ఈ ప్రాజెక్టు క్రింద ఉందని ఆయన చెప్పారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా ఈనిధులు విడుదలయ్యాయని తెలిపారు. త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, పనులు అత్యుత్తమ నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖలతో సమన్వయం జరుపుతామని ఆయన చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చినహామీ మేరకు మహబూబ్‌నగర్‌కు ఐఐఐటి/నిట్ తెచ్చి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చానని, అందులో ఐఐఐటి ఇప్పటికే మహబూబ్‌నగర్‌కు వచ్చిందని, 240 మంది విద్యార్థులతో కళాశాల ప్రారంభం అయిందని గుర్తుచేశారు. ఇప్పుడు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ కూడా అమలు దిశగా సాగుతుండటం సంతోషకరమని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఇప్పటివరకు సుమారు రూ. 1000 కోట్ల నిధులు మహబూబ్‌నగర్ అభివృద్ధికి తెచ్చామని, కొన్ని పనులు పూర్తికాగా, మరికొన్ని టెండర్/గ్రౌండింగ్ దశలో ఉన్నాయని వివరించారు. 29 ఏళ్ల వయసులోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం వదిలి, తెలంగాణ

మిగతా 2లో



## కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం పేదలకు వరం

- అర్హులైన వారందరి కూడా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం
- కళ్యాణ లక్ష్మీ/ షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి /షాది ముబారక్ లబ్ధిదారులకు మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికి కల్పిస్తాం అని త్వరలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా పంపిణీ చేయడం జరుగుతుంది అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## త్వరలోనే ఊట్కూర్ రైల్వే స్టేషన్ క్రాసింగ్ స్టేషన్‌గా అప్‌గ్రేడ్

**- మంత్రి వాకిటి శ్రీహరి**



**ఊట్కూర్ సూర్యన్యూస్:** ఊట్కూర్ రైల్వే స్టేషన్‌ను క్రాసింగ్ స్టేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడంపై దక్షిణ మధ్య రైల్వే సానుకూలంగా స్పందించినట్లు రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సేవలశాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవను మంత్రి వాకిటి శ్రీహరి కలిసి ఈ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఊట్కూర్‌ను క్రాసింగ్ స్టేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడం స్థానిక ప్రజల చిరకాల ఆకాంక్ష. ఈ ప్రాజెక్టు వల్ల సుమారు 30 గ్రామాల ప్రజలు, దాదాపు 60 వేల మంది లబ్ధి పొందనున్నారు. వీరంతా జీవనోపాధి కోసం వివిధ నగరాలకు సులభంగా రాకపోకలు సాగించగలరు, అని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మరోసారి గుర్తుచేస్తూ, వికారాబాద్%–%కృష్ణా కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.438 కోట్లు భూసేకరణ కోసం కేటాయించిందని తెలిపారు. ఈ122 కి.మీ రైల్వేలైన్ కృష్ణా%–%మక్తల్%–%నారాయణపేట%–%దామరగిద్ద%–%బలంపేట%–%దౌల్తాబాద్%–%కొడంగల్%–%పరిగి%–%వికారాబాద్ అలైన్‌మెంట్‌లో ఊట్కూర్ స్టేషన్ ఒకప్రధాన కేంద్రంగా గుర్తించబడిందని చెప్పారు. ఈఅంశంపై రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ సానుకూలంగా స్పందించి, ఊట్కూర్ స్టేషన్‌ను క్రాసింగ్ స్టేషన్‌గా అప్‌గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జీఎం కోట్ల ఉదయ్ నాథ్, రైల్వే సెక్రటరీ శ్రీనివాస్, ఊట్కూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యజ్ఞేశ్వర్ రెడ్డి, శివ పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, సూర్యన్యూస్:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని పాలెం, కానాయిపల్లి గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్దేశించిన రిజిస్టర్లు నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అదేవిధంగా కలెక్టర్ స్వయంగా తేమశాతాన్ని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన వెంటనే సీరియల్ నెంబర్ల వారీగా ఎంత దాన్యం తెచ్చారు, ధాన్యం తేమ తెచ్చిన రోజు ఎంత ఉంది అనే వివరాలు రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు.నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కేటాయించిన మిల్లుకు ధాన్యాన్ని వెంటనే లోడ్ చేసి పంపించేయాలని సూచించారు. ఇక వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సన్న రకం వరి ధాన్యాన్ని దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గతంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారు మాత్రమే కొనుగోళ్ళ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమం : సాగు రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు నేస్తం కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని కలెక్టర్ పేర్కొన్నారు.కొత్తకోట మండల పరిధిలోని పాలెం గ్రామంలో రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్థానిక రైతులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటలకు ఏర్పడే తెగుళ్ల నుంచి ఎలా కాపాడుకోవాలి అనే అంశంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి నిపుణులు మెలకువలు తెలియజేయగా రైతులు వీక్షించారు. డిసిఓ రాణి, డిసిఎస్ఓ కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వినీత్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
5 నవంబరు 2025

## భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్ట్

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యమంలో ప్రజల కోసం పోరాటం చేశానని, ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని తెలిపారు. మహబూబ్‌నగర్ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సే తనకు మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. 24 గంటలు నేను ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నామని, అందుకే మహబూబ్‌నగర్‌కు ఎన్నడూ లేనివిధంగా నిధులు వస్తున్నాయని చెప్పారు. మహబూబ్‌నగర్ ప్రజలు నమ్మినన్ను గెలిపించుకున్నందుకు మహబూబ్‌నగర్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహబూబ్‌నగర్ ను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉంచడమే తన కర్తవ్యం అని, ఏ పార్టీ అని నేను చూడనని రాష్ట్ర ప్రతినిధిగా నేను కేంద్ర ప్రభుత్వంతో అత్యధిక నిధులు తెచ్చేందుకు అన్ని విధాలా ప్రయత్నం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. అందుకే పార్టీలకు అతీతంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో నిధులు తెస్తున్నామని ఆయన చెప్పారు. గతంలో మహబూబ్‌నగర్ అభివృద్ధికి ఈ స్థాయిలో ప్రాజెక్టు లు ఎవరైనా తెచ్చినట్లు నిరూపిస్తే చర్చకు సిద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, సీజే బెనహర్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## రైతు కుటుంబం నుండి వైద్య పట్టభద్రుడిగా మెరుగు వెంకటస్వామి విజయగాథ

### - గ్రామ యువత స్ఫూర్తిగా తీసుకోవాలి : గ్రామ పెద్దల సూచన



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** పెద్దకార్పాముల గ్రామానికి చెందిన మెరుగు వెంకటస్వామి కృష్ణ య్యశే, మెరుగు బాలపీరూ, బొందమ్మ దంపతుల కుమా రుడు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన వెంకటస్వామి తన చిన్ననాటిలోనే తండ్రిని కోల్పోయిఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ చదువుపై మక్కువతో ముందుకు సాగాడు. బీచుపల్లి గురుకుల పాఠశాలలో ప్రాథమిక విద్యను, హైదరాబాద్‌లోని అరవిందో కళాశాలలో ఇంటర్‌మీడి యట్ విద్యను పూర్తి చేసిన అనంతరం, వైద్య విద్యలో గవర్నమెంట్ సీటు సాధించి గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పట్టా పొందాడు. అనంతరం వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో గవర్నమెంట్ సీటుతో మాస్టర్ ఆఫ్ సర్జరీ (ఆర్థోఫిట్ ఎమ్మెస్) పూర్తి చేశాడు. ఈ విజయంతో గ్రామ యువకులు, తల్లి బొందమ్మ, చిన్ననాన చిన్నయ్య, తమ్ముళ్లు మెరుగు రాజు, శివతో పాటు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ వెంకటస్వామికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 20 లక్షల ప్రమాద బీమా క్లైమ్ చెక్కు అందజేత



**మద్దూరు సూర్య న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండలం లింగల్‌చెడ్ కు చెందిన బుచ్చమ్మ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది ఆమె నామినీ అయిన రాజు 20,00,000 ప్రమాద బీమా క్లైమ్ చెక్కు ను ఎస్బీఐ జనరల్ ఇన్సూరుటన్స్ %-% ఐఓబీ గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ పాలసి ద్వారా హైదరాబాద్ రీజినల్ ఆఫీస్ చీఫ్ జనరల్ మేనేజర్ (సిజిఎమ్) గోపాల్ స్వయంగా పాల్గొని లబ్దిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ ఎస్ సిజిఎమ్, ఐఓబీ రీజినల్ ఆఫీస్, హైదరాబాద్ వెంకటేష్ సీనియర్ మేనేజర్ %౮% మార్కెటింగ్ హెడ్, ఐఓబీ హైదరాబాద్ రాజ్ కుమార్ మేనేజర్, ఎస్బీఐ జనరల్ ఇన్సూరుటన్స్ భార్గవి ఎస్బీఐ జనరల్ ఇన్సూరుటన్స్ ప్రతినిధి ఎం. రమణ బ్రాంచ్ మేనేజర్, ఐఓబీ లింగల్‌చెడ్ శ్రీ రాణా డిప్యూటీ మేనేజర్, ఐఓబీ లింగల్‌చెడ్ ఐఓబీ మరియు ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ సంయుక్తంగా అమలు చేస్తున్న గ్రూప్ ప్రమాద బీమా పాలసీ కింద కస్టమర్లకు లభించే ప్రయోజనాల్లో ఇది ఒక ముఖ్యమైన ఉదాహరణ అని అధికారులు తెలిపారు. బ్యాంక్ కేవలం బ్యాంకింగ్ సేవలకే పరిమితమై ఉండకుండా, కష్ట సమయంలో కూడా వినియోగదారులకు తోడుగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**నవాబుపేట్ సూర్యన్యూస్:** వ్యక్తి అదృశ్యమైన సంఘటన కాకర్లపహాడ్ చోటుచేసుకుంది. ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కాకర్ల పహాడ్‌లో గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల ఆంజనేయులు( 65) అనే వ్యక్తి జిల్లా కేంద్రంలో రిక్షా తొక్కుతూ జీవనం కొనసాగించేవాడు. కాగా గత నెల 18వ,తేదీన యధావిధిగా జిల్లా కేంద్రానికి రిక్షా తొక్కే పని నిమిత్తం వెళ్లి ఈరోజు వరకు తిరిగి రానందున, కుటుంబ సభ్యులు బంధువులను తెలిసిన వారిని అడిగిన ఆచూకీ లభించలేదు.ఆంజనేయులు భార్య లక్ష్మమ్మ మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## పశువులకు గాలి కుంటూ నివారణ టీకాలు తప్పనిసరి



**వెల్దండ సూర్యన్యూస్:** పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి అని. రాష్ట్ర స్థాయి పర్యవేక్షకులు వెంకటయ్య గౌడ్. జిల్లా పశు వైద్యాధికారి. శేఖర్. విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ యాదవ్. మండల పశు వైద్య అధికారి శ్యాంసుందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుండాల.చౌక్యానపల్లి గ్రామాలలో క్షేత్రస్థాయిలో సందర్శించారు. అనంతరం రైతులతో రైతులతో మాట్లాడి గాలికుంటు నివారణ టీకాల పనితీరును తెలియజేశారు. గాలికుంటు వ్యాధి పశువులకు సంక్రమించినప్పుడు పశువుల ఆరోగ్యం క్షీణించి పాల దిగుబడి తగ్గుదల వలన రైతులు నష్టపోతారని. కావున ప్రతి రైతు ఈ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు రైతులకు సూచించారు. అనంతరం పశువులకు టీకాలు వేశారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది నరేష్ రెడ్డి .నరసింహ .పనిచేందర్ రెడ్డి. శ్రీను. తిరుపతయ్య. గోపాలమిత్రలు. బాలు .మొగులయ్య. సాయిబాబా. సూపర్వైజర్. కృష్ణ రైతులు శశిధర్ రెడ్డి. రామకృష్ణ. సుమంత్ రెడ్డి. పెద్దయ్య. బాలస్వామి. తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లు వాహనదారులకు ఇక్కట్లు



**వెల్దండ సూర్యన్యూస్:** చౌక్కానపల్లి నుండి బొల్లంపల్లి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లతో నిత్యం వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు. ఎదుర్కొంటున్నారు. అటువైపుగా వచ్చే వాహనాలు బాటసారులు కనబడకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే ఆర్.అండ్.బి అధికారులు చొరవ చూపి రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని వాహనదారులు. గ్రామస్తులు కోరుతున్నారు.

## పిహెచ్‌ఎస్సిలో ఘనంగా ఆశా డే



**మాగనూర్ సూర్యన్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఘనంగా ఆషాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య అధికారి జయచంద్ర మోహన్, ఎన్సిడి డిస్టిక్ రవీందర్ మెడికల్ ఆఫీసర్ రాణి తేజస్విని పాల్గొని ఆశడే ప్రాముఖ్యత వివరించారు. మాత శిశు సంరక్షణ, అప్పుడే పుట్టిన బిడ్డకు సంరక్షణపై అవగాహన కల్పించేలా అవశ్యకత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు ,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టి-సాట్ పోటీల విజేతలు వీరే



**నవాబుపేట్ సూర్య న్యూస్:** టి-సాట్ మండల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ విజేతలు వీరే వ్యాసరచనలో మొదటి బహుమతి అక్షిత నవాబుపేట ఉన్నత పాఠశాల,ద్వితీయ బహుమతి దీక్షిత ఉన్నత పాఠశాల చౌడూర్, జనరల్ నాలెడ్జ్ లో మొదటి బహుమతి అంకిత ఉన్నత పాఠశాల నవాబుపేట, ద్వితీయ బహుమతి అశ్విని ఉన్నత పాఠశాల నవాబుపేట. ఉపన్యాసంలో మొదటి బహుమతి ప్రాథమికోన్నత పాఠశాల కాకర్లపహాడ్, ద్వితీయ బహుమతి ఉన్నత పాఠశాల యన్మన్ గండ్లకు రావడం జరిగింది.

## పిడుగుపాటుకు ఆవులు మృతి



**వెల్దండ, సూర్య న్యూస్:** మండల పరిధిలోని తిమినోనీపల్లి గ్రామానికి చెందిన. గుమ్మకొండ. లింగమయ్యకు చెందిన మూడు పాడి ఆవులు సోమవారం రాత్రి కురిసిన వర్షానికి. తన వ్యవసాయ పొలంలో వర్షంతో పాటు పిడుగు పడటంతో. మూడు. ఆవులు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. సోమవారం రాత్రి తన పశువుల షెడ్డులో ఆవులను కట్టేసి ఇంటికి వచ్చిన రైతు లింగమయ్య .మంగళవారం వేకువజామున ఆవులు పాలు పిండడానికి వెళ్లి చూడగా మూడు ఆవులు వివిధ జీవులుగా పడి ఉండడం చూసి రైతు కన్నీరు మున్నీరు అయ్యాడు. మూడు ఆవుల విలువ సుమారు రెండు లక్షల. రూపాయలు ఉంటుందని రైతు వాపోయాడు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు

## కల్వకుర్తిలో మూడు తులాల బంగారం చోరీ



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ లో మూడు తులాల బంగా రం చోరీకి గురైంది. మంగళవారం ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివ రాలు.. సుభాష్ నగర్ కాలనీకి చెందిన లక్ష్మణ్ గౌడ్ నూతన గృహప్రవేశం చేసి నిద్రిస్తున్న సమయంలో రాత్రి మూడు గంటలకు ఒక మహిళ మెడలో మూడు తులాల బంగారు నల్లపూసల దండ దొంగలించడం జరిగిందని ఎస్సై తెలిపారు, సంఘటన స్థలానికి కల్వకుర్తి సీఐ నాగార్జున, క్లూ టీం పరిశీలించడం జరిగిందన్నారు, లక్ష్మణ్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.

## పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిహెచ్ ఎంను సన్మంచిన విద్య శాఖ సంచాలకులు




**మద్దూరు సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్టం లో మల్టీ జోన్%-%2లో జిల్లాల్లో పిఎంశ్రీ పాఠశాలల్లో అద్భుత ప్రదర్శన కనబరిచినపీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలపెదిరిపాహాడ్ హెచ్‌ఎంకు విశేషగౌరవం లభించింది పెదిరిపహాడ్ పాఠశాల, నారాయణపేట జిల్లా రాష్ట్రంలోని 10 ఉత్తమ పిఎం శ్రీ పాఠశాలలలో ఒకటిగా ఎంపికైంది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ బాలకిష్టప్పను పాఠశాల విద్యా సంచాలకులు శ్రీ నవీన్ నికోలస్, శాలువా, మేమెంటోతో సన్మానించి అభినందించారు.

## జోరుగా బిజెపి ప్రచారం



**గండీడ్ మేజర్ న్యూస్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. వెన్నఈశ్వరప్ప ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ప్రభుత్వాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలకు జూబ్లీహిల్స్ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని, ఈ ప్రాంతం అభివృద్ధి కోసం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

## అపార్ ఐడీ త్వరితగతిన పూర్తిచేయండి : డిఈఓ



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ జిల్లాలోని అన్ని మండలాల విద్యా అధికారులకు, అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బి.ఎడ్ కళాశాలలోని గాంధీ హాల్ లో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డిఈఓ మాట్లాడుతూ ,కలెక్టర్ విజయేందిరా ఆదేశాల మేరకు ప్రతీ విద్యార్థికి అపార్ ఐడి జెనరేట్ చేయాలని, ప్రతి పాఠశాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సముదాయ సమావేశాలను ఎజెండా ప్రకారం నిర్వహించాలని, పాఠశాలలో వున్న ఐ.ఎఫ్.పిలను, కంప్యూటర్లను వినియోగించాలని,మధ్యాహ్న భోజన పథకం ను సక్రమంగా అమలు చేయాలని మిగిలిన అన్ని అంశాల్లో కూడా మన జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఈఓ, ఎంఈఓ లక్ష్మణ్ సింగ్, సిఏంఓ సుధాకర్ రెడ్డి, అన్ని మండలాల విద్యా అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోపాల్పేట ఎంఈఓగా ఎస్ చంద్రశేఖర్




**గోపాల్పేట సూర్య:** గోపాల్పేట మండలవిద్యాధికారిగా ఎస్ చంద్రశేఖర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు వనపర్తి జెడ్పిహెచ్ఎస్ హరిజనవాడ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు ఇంతవరకు ఏదులమండల ఎంఈఓ గా పనిచేస్తున్న ప్రభాకర్ ఇప్పటివరకు ఇన్చార్జిగా వ్యవహరించారు ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాల లను పర్యవేక్షిస్తూ నా దృష్టికి వచ్చిన సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని విద్యార్థుల అభివృద్ధి కోసం పాఠశాల నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని 10వ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ ను ఉపాధ్యాయులు సన్మానించారు అదేవిధంగా ఇన్చార్జిగా పనిచేసిన ప్రభాకర్ ను సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల అధికారి గణేష్ కుమార్ అసిస్టెంట్ డిసిఇబి సెక్రెటరీ శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయులు ఎంఆర్పిసి సిబ్బంది చంద్రశేఖర్ నిర్మల తదితరులు ఉన్నారు.

## కూలీల భాగస్వామ్యానికి ప్రాధాన్యత పై గ్రామ సభ



**రేవల్లి సూర్య న్యూస్ :** గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన పని కల్పన, కొత్త పనుల గుర్తింపు లక్ష్యంగా,కూలీల భాగస్వామ్యానికి ప్రాధాన్యత పై మంగళవారం నాగపూర్ లో గ్రామసభ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కీర్తన మాట్లాడుతూ చట్ట ప్రకారం ప్రతి కుటుంబానికి కనీసం వందరోజుల పని దినాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ సంవత్సరం వేతనాల చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా చూసుకోవడంతో పాటు, పనుల కేటాయింపులో పారదర్శకత పాటించాలని తీర్మానించారు. ఈ కీలక సమావేశానికి ఎంపీఓ నరసింహారెడ్డి, ఏపీవో నరసింహా, పంచాయతీ కార్యదర్శి, ఉపాధిహామీ కూలీలు,గ్రామస్తులు హాజరైనారు.

## వనపర్తి పాలిటెక్నిక్ వసతి గృహ నిర్మాణాలకు రూ .13.15 కోట్ల నిధులు మంజూరు



**వనపర్తి ప్రతినిధి, సూర్య న్యూస్:** విద్యాపర్తిగా పేరెన్నికగన్న వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల బాలుర, బాలికల వసతి గృహాల నిర్మాణాలకు ప్రభుత్వం రూ 13.15 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం.రేవంత్ రెడ్డి ఇప్పటికే విద్యార్థులకు కాస్మెటిక్స్ చార్జీలు పెంచి ఇవ్వడంతో పాటు, ప్రతి విద్యాలయానికి కావలసిన అన్ని రకాల సదుపాయాలను అందిస్తూ వస్తున్నారని ఎమ్మెల్యే. మేఘా రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో గల వసతి గృహానికి సంబంధించి బాలుర,బాలికల నూతన వసతి గృహాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ నిధుల మంజూరు కి సహకరించిన సీఎం. రేవంత్ రెడ్డి,ఇంచార్జ్ మంత్రి. దామోదర్ రాజనర్సింహ, జిల్లా మంత్రి.జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీ.మల్లు రవిలకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, సూర్య న్యూస్:** బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని, వాటిని నివారించే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని పాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని చెప్పారు. బాల్య వివాహాల చట్టం ప్రకారం బాల్యవివాహాలను చేస్తే తల్లిదండ్రుల పైనే కాకుండా వివాహానికి హాజరైన వారు, ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులని తెలియజేశారు. బాల్యవివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసి అధికారులకు తెలియజేయకపోవడం కూడా తప్పేనని అన్నారు. గ్రామస్థాయిలో బాల్యవివాహాలను కట్టడి చేయడంలో ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్ల పాత్ర కీలకమని కలెక్టర్ తెలిపారు.ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు, గాని చిన్నారుల పైన వేధింపులు గాని సమాచారం తెలిస్తే 1098 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్‌చేసి సమాచారం తెలియజేయాలని సూచించారు. పాలెం గ్రామంలో గత రెండేళ్లుగా ఒక్క బాల్యవివాహం కేసు కూడా నమోదు కాలేదని ఇది అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిలో ఉద్యోగులు ఉంటే వారి ఉద్యోగాలను కోల్పోవడం జరుగుతుందని చెప్పారు.అమ్మాయిలను బాగా చదువుకోనిస్తే జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని గత సంవత్సరం జిల్లాలోని అత్యుత్తమ మార్కులు కనబరిచిందని అలాంటి అమ్మాయిలను ప్రోత్సహిస్తే పదిమందికి ఆదర్శంగా నిలుస్తారని చెప్పారు. అలాకాకుండా బాల్యవివాహాలు చేస్తే జీవితంలో ఎత్తుకు ఎదగలేరని, అంతేకాకుండా ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో డిపిఓ తరుణ్ చక్రవర్తి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డిసిపిఓ రాంబాబు, కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వినీత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెనకబడిన పిల్లలపై శ్రద్ధ వహించాలి : మండల విద్యాధికారి శివప్రసాద్



**ఉండవెల్లి సూర్యన్యూస్:** ప్రభుత్వ పాఠశాలలోని బోధనలు చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు కు వెనకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పుల్లూరు ప్రాథమిక పాఠశాల అక్కడ విద్యార్థులతో విద్యా బోధనలు పాఠ్యపుస్తలను చదివించారు. ఇంగ్లీష్ పై పట్టు ఉండాలని ఉపాధ్యాయులకు సూచిం చారు. పిల్లలు చదవడం రాయడం తప్పక వచ్చి ఉండాలని లేనిచో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యా యులు బాధ్యత వహించాలని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి ప్రభుత్వ నిబంధనాల మేరకు రుచికరమైన భోజనాలు వడ్డించాలని సూచించారు రోజువారి ప్రకారం మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలు ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను పాల్గొన్నారు.

## రైతు ఉత్పదారి సమస్త రైతుకు ఎంతో మేలు

### - కలుగొట్ల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గజేందర్ రెడ్డి



**ఉండవెల్లి సూర్యన్యూస్:** రైతు ఉత్పత్తిదారి సమస్త ఎఫ్ఏఓ రైతుకి ఎంతో మేలని కల్లుగోట్ల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గజేంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ సొసైటీ కార్యాలయంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీలో సభ్యత్వం పొందితే 330 రూపాయలు ఎఫ్ఏఓలో నమోదు చేసుకోవడానికి ?2000 రూపాయలతో నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. రైతు ఉత్పత్తి సమస్త ద్వారా 136 సేవలు రైతులకు అందుబాటులో ఉంటాయని వాటిని సద్విని చేసుకునేందుకు ఖచ్చితంగా నమోదయి ఉండాలని వారు తెలిపారు. మహిళా రైతులు కూడా ప్రయోజనం ఉంటుందని కుటుంబం లోని ఇద్దరు భూమి కలిగి ఉంటే ఇద్దరు తప్పకుండా నమోదు చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో రైతు ప్రయోజనాల కోసం రైతు ఉత్పత్తిదార సంస్థ ఏర్పడిందని దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని వారు సూచించారు. అన్ని రంగాల్లోనూ ప్రయోజనం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రైతుకు రుణాలు ఎరువులు మందులు సబ్సిడీ యంత్రాలు తదితర వంటివి పొందాలంటే ఖచ్చితంగా పేరు నవోదయ ఉండాలని తెలిపారు. ఒక సొసైటీకి 750 వరకు నమోదుకు సభ్యత్వానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారి అనిత మాట్లాడుతూ... రైతులు సాగు చేసేందుకు పంటను కాపాడుకునే విధానంలో శాస్త్రవేత్తలు సూచించిన సలహాలు తీసుకొని ముందుకెళ్లాల నీ వ్యవసాయ అధికారి అనిత తెలిపారు. మండలంలోని రైతు వేదికల్లో శాస్త్రవేత్తలు వీడియో ద్వార టెలి కాన్ఫరెన్స్ తో మాట్లాడుతారని రైతులు తప్పకుండా అట్టి కార్యక్రమానికి పాల్గొనాలని తెలిపారు. రైతు ఉత్పత్తిదారి సమస్త రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని భవిష్యత్తులో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ ఆడిట్ అధికారి పాల్గొన్నారు.

## పాత నిధులనే తాను తెచ్చినట్లు ప్రగల్భాలు పలకడం మేఘారెడ్డికే సొంతం

### - పాలిటెక్నిక్ నిధులపై పదే పదే అబద్ధాలు చెబుతున్న ఎమ్మెల్యే

### - జిల్లా మీడియా కన్వీనర్.నందిమల్ల అశోక్



**వనపర్తిప్రతినిధి, సూర్యన్యూస్:** వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల పునరుద్దరణ, వసతి గృహాల పునర్నిర్మాణం కోసం కోసం మాజి మంత్రి. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిధులు మంజూరు చేస్తే... అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి జిఓ నంబర్స్ మారిస్తే అభివృద్ధి మీ ఖాతాలో పడుతుందా? అని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ, వసతి గృహాల పునర్నిర్మాణం కోసం గత%శీ%లో మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ కోసం రూ.13కోట్ల 40లక్షలు,బాలుర వసతి గృహాల పునర్నిర్మాణం కోసం రూ.4కోట్ల 30లక్షలు,బాలికల వసతి గృహాల పునర్నిర్మాణం కోసం రూ.4కోట్ల 30లక్షలు మొత్తం అన్నింటికీ కలిపి రూ.22కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగిందని ఎన్నోసార్లు పత్రికల ద్వారా ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. కానీ వనపర్తి ఎమ్మెల్యే.మేఘారెడ్డి గత%శీ%లో పాలిటెక్నిక్ అభివృద్ధి కోసం తామే రూ.22కోట్లు నిధులు మంజూరు చేశామని ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వనవర్తి నిధులపై బిఆర్ఎస్ పార్టీగా ఎన్నోసార్లు ఖండించిన రోజుకో కొత్త జిఓ పేరిట ప్రజలను మభ్యపెట్టడం మంచిది కాదని హితవు పలికారు. గత%శీ%లో ఆ నిధులు లేవని మళ్ళీ కొత్త జిఓ ద్వారా రూ.22కోట్లు మంజూరు చేస్తున్నామని చెప్పిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి నేడు పాలిటెక్నిక్ వసతి గృహాలకు రూ.13కోట్ల 15లక్షలు నిధులు మంజూరు అని ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని నందిమల్ల అశోక్ అన్నారు. రెండేండ్లుగా మీరు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, మాజి మంత్రి.నిరంజన్ రెడ్డి మంజూరు చేయించిన నిధుల్ని తాము తెచ్చినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కొత్త అభివృద్ధి పనులు మంజూరు చేయించి తన ప్రతిష్టను పెంచుకోవాలి కానీ గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను తమ అభివృద్ధి అని చెప్పుకోవడం మానుకోవాలని అన్నారు.

సూర్య www.suryaa.com
బుధవారం
5 నవంబరు 2025

## రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో వరిధాన్యం పండించిన రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోఉన్న అంకిళ్ల, కోయిలకొండ, మల్కాపూర్, గార్లపాడు గ్రామాలలో సొసైటీ, ఐకెపి ద్వారా వరికొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో ధనుంజయ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యపాల్ రెడ్డి, సంపత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే రైతులు తేమ శాతం తక్కువగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపిసిసిలు మల్లేష్, కేశవులు, సొసైటీ సీఈఓ శ్రీరామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పి శేఖర్, రవి నాయక్, రాజశేఖర్ గౌడు, రామస్వామి, బండి నాగరాజ్, గార్లపాడు దస్తగిరి, మల్లికార్జున్ గౌడ్ ,అఖిల్ నాయక్, సొసైటీ సిబ్బంది భాస్కర్, ఐకెపి వివో ఏ నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ తులసి దామోదర స్వామి కళ్యాణం



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో గల శ్రీ తులసీ బృందావనంలో మంగళవారం కార్తీక దామోదరస్వామి తులసి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మధుసూదనాచారి ధీరేంద్ర దాస్ రవి పట్వారి అరవిందరావు తదితరులు ఆధ్వర్యంలో శ్రీ తులసి కళ్యాణాన్నిఅంగరంగవైభవంగా నిర్వహించారు.

## మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అల్లంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప



**అలంపూర్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉద్దేశంతో ప్రతి రైతు నష్టపోకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతులు అమ్ముకొని లబ్ధి చేకూరాలని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం సంకల్పించింది. కనుక రైతులందరూ ప్రభుత్వం నిర్ణయించిన సెంటర్లకు వెళ్లి అమ్ముకోవాలని మొక్కజొన్నలు క్వింటాలు 2400 రూపాయలు చెల్లిస్తుంది మరియు పత్తి రైతులు కూడా నష్టపోకుండా అల్లంపూర్ చౌరస్తా దగ్గరలో శ్రీ సిద్ధి వినాయక కాటన్ మిల్ నందు ప్రభుత్వం క్వింటాలు 8100 కొనుగోలు చేస్తున్నారు కావునా రైతులందరూ గమనించి ప్రభుత్వ నిబంధన ప్రకారం పండించినపంట అమ్ముకోవాల్సిందిగా తెలియజేశారు. సింగల్ విండో అధ్యక్షుడు రాఘవరెడ్డి మార్కెడ్ డిఎం మరియు కాంగ్రెస్ నాయకులు భీమవరం చంద్రశేఖర్ రెడ్డి ఊట్కూరు నరసన్ గౌడ్ క్యాతూర్ మద్దిలేటి బైరాపురం రమణ క్యాతురు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు రివార్డ్ అందించిన జిల్లా ఎస్పీ




**నారాయణ పేట టౌన్ సూర్యన్యూస్:** జిల్లాలో నిషేధిత మత్తు పదార్థాల సరఫరా పై గట్టి పర్యవేక్షణలో భాగంగా ఇటీవల గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకొని నిందితులను జైలుకు పంపిన మక్తల్ సర్కిల్, టాస్క్ ఫోర్స్ పోలీసు అధికారులు సిబ్బందిని మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సైలు, పురుషోత్తం, నవీద్, హడ్ కానిస్టేబుల్ గోప్యనాయక్, పిసి లు రాఘవేందర్, రామస్వామి,అశోక్ కుమార్, శ్రీకాంత్, భాను, లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అభినందించి రివార్డ్ అందజేశారు.

## పెండింగ్ స్కాలర్ షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలి




**మక్తల్ సూర్యన్యూస్:** పెండింగ్ స్కాలర్ షిప్స్‌ను వెంటనే విడుదల చెయ్యాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంత్రివర్యులకు వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం పట్టణ కేంద్రంలో మంత్రి కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నాయకులు నరహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వవలసిన పీజురీయంబర్స్ మెంట్స్ స్కాలర్ షిప్స్ గత ఆరేళ్ల నుండి ప్రభుత్వం చెల్లించడం లేదు. 2023-2024 - విద్యాసంవత్సరం 2100కోట్లు, 2024-2025 విద్యాసంవత్సరం -2100 కోట్లు 2025 2026 - విద్యాసంవత్సరం 2200 కోట్లు మొత్తం 6,300 కోట్లు కాంగ్రెస్ ప్రభుర్వం ఏర్పాటైన దగ్గర నుండి విద్యార్థులకు ఇవ్వాలసిన ఫీజులు, అలాగే గత ప్రభుత్వం హయంలో 4100 కోట్లు బకాయిలు ఉన్నాయి అని మొత్తం 10,500 కోట్లు బకాయిలు ఉన్నాయి. వీటిలో దసరా కంటే ముందు ప్రభుత్వం యాజనూన్యాలు సమ్మె సందర్భంగా చర్చలు జరిపి దసరాకు - 800 కోట్లు దీపావళి-900 కోట్లు నవంబర్ నెలలో -300 మొత్తం 1200 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వాటిలో 300కోట్లు చెల్లించారు అని మిగతా బకాయిలు చెల్లించలేదు. ఫలితంగా విద్యార్థులే ఫీజులు చెల్లించుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలలో, హస్టల్స్ ఫీజులను కూడా వారే చెల్లిస్తున్నారు. ఇంకో ప్రక్క ప్రైవేటు యాజమాన్యాలు కూడా వారి ఇబ్బందులు రీత్యా సమ్మెలోకి వెళ్ళాలి. కావున మీరు ప్రభుత్వంతో చర్చించి ఫీజులను విడుదల చేయించేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, మహేందర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నగరేశ్వర స్వామి ఆలయంలో జ్వాల తోరణం



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలో వెలిసిన పురాతనమైన శ్రీ శ్రీ నగరేశ్వర స్వామి దేవాలయంలో అతి పవిత్రమైన కార్తీకమాసం సోమవారం రోజున భక్తి, భజనలతో నాలుగు సార్లు గుడి చుట్టూ నగరేశ్వర స్వామిని పల్లకి సేవలో ఊరేగించి,అనంతరం ఐదవ వ సారి స్వామివారి పల్లకి తో పాటు జ్వాలా తోరణం క్రింద నుంచి ప్రజలు వెళ్ళటం వలన ప్రజలందరికి అష్ట ఐశ్వర్యాలు సిద్దిస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం సాయిలు మేస్త్రి ఆధ్వర్యంలో పలకల కోలాటం నిర్వహించారు, ఈ జ్వాల తోరణం కార్యక్రమానికి కమిటీసభ్యులు, భక్తులు, కాలనీ వాసులు, పురప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు,ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ పెద్దలు కట్ట సురేష్,తిరుపతి నర్సిములు, ఆలయ అర్చకులు సిద్ధి లింగ స్వామి, కమిటీ సభ్యులు నాగరాజు, బి. లక్ష్మీనారాయణ, కొండయ్య, ఆశప్ప తిప్పన్న వెంకటేష్,లక్ష్మణ్, రమేష్, శ్రీనివాస్, నర్సిములు గ్రామ పెద్దలు కోళ్ల వెంకటేష్, డాక్టర్ శ్రీరాములు, కావలి శ్రీహరి, బిల్డర్ తాయప్ప, కావలి వెంకటేష్, మామిళ్ళ బుగ్గప్ప, సుకన్య శేఖర్, బోయ వెంకటేష్,రవీందర్ టీచర్,సాయిలు మేస్త్రి,కాలని వాసులు, మహిళలు, పురుషులు, చిన్నారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం





**రాజోలి సూర్యన్యూస్:** జోగులాంబగద్వాల జిల్లా, రాజోలి మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మానవహక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మై తెలంగాణ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్దొడ్డి హసన్ ఆధ్వర్యంలో, ఏర్పాటు చేయబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడ్వకేట్ బంగారు నాగేశ్వర్ రెడ్డి, అడ్వకేట్ సూర్య ప్రకాష్ పాల్గొని విద్యార్థులకు మానవ హక్కుల ప్రాముఖ్యత, వ్యక్తిగత స్వేచ్ఛ, పౌరుల హక్కుల పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. మానవ హక్కులు అనేవి ప్రతి మనిషికి జన్మతహగా లభించే హక్కులు. జీవించడానికి స్వేచ్ఛ, విద్య, ఆహారం, ఆరోగ్యం, మరియు సమానత్వం వంటి హక్కులు ప్రతి పౌరుడికి ఉండాలి. జాతి, మతం, వర్గం, లేదా లింగం ఆధారంగా ఎవరికీ వివక్ష ఉండకూడదనే భావనను ఇవి ప్రతిబింబిస్తాయి. సమాజంలో శాంతి, సమానత్వం, మరియు న్యాయవ్యవస్థ బలపడటానికి మానవ హక్కులు మూలాధారం. వీటి ద్వారా పౌరులు తమ హక్కులను తెలుసుకుని, ఇతరుల హక్కులను గౌరవించేందుకు ప్రేరణ పొందుతారు. విద్యార్థుల దశ నుంచే ఈ అవగాహన పెంపొందితే, భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దుకోవచ్చు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భగీరథ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ బాబా, మరియు సమాచార హక్కు చట్టం జిల్లా ప్రతినిధి ఎం. డి.నిషాక్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మానవ హక్కులపై విలువైన జ్ఞానాన్ని పొందారు. ఈ సందర్భంగా మై తెలంగాణ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్దొడ్డి హసన్ మాట్లాడుతూ, రాజోలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు త్వరలో మానవ హక్కుల పరిరక్షణ గురించి వ్యాసరచన పోటీలు కూడా నిర్వహిస్తామని తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి : జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక





**గద్వాల ప్రతినిధి సూర్యన్యూస్:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తాము అనుకున్న రంగాల్లో రాణించేందుకు ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ఆదేశాల మేరకు గట్టు మండలం మాచర్ల, ఇందువాసి గ్రామాల్లోని జడ్పీహెచ్ఎస్ తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో ప్రత్యేక ప్రేరణాత్మక తరగతుల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు తరగతులకు హాజరై ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి పాఠాన్ని కేవలం ఒక సబ్జెక్టుగా చూడకుండా తమ భవిష్యత్తును మార్చే గొప్ప అవకాశంగా భావించాలని సూచించారు. ఉపాధ్యాయులు రేపు చెప్పబోయే పాఠాన్ని ఒకరోజు ముందుగానే విద్యార్థులు ఇంటి వద్ద చదువుకుని వస్తే ఆ పాఠంపై విద్యార్థులకు శ్రద్ధ పెరిగి సులభంగా అర్థమవుతుందన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను వినకుండా ఇతర విషయాలు ఆలోచిస్తే ఏకాగ్రత కోల్పోవాల్సి వస్తుందన్నారు. క్రమశిక్షణ అలవర్చుకొని, సమయపాలన పాటిస్తూ, ఉపాధ్యాయులు ఇచ్చిన హోంవర్క్ ను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలన్నారు. చదువులో చురుగ్గా రాణించాలంటే శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు వ్యాయామం చేసేందుకు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు కూడా కొంత సమయం కేటాయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## పాఠశాల ఆవరణలోనికి వరద నీరు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో వర్షపు నీరు పాఠశాల ఆవరణలోకి రావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థలకు గురవుతున్నారు, మంగళవారం భారీ వర్షం పడడం తో వీధుల నుండి వచ్చే వరద నీరు పాఠశాలలోకి చేరుకోవడంతో ఇబ్బందులకు గురయ్యారు, కొంత కాలంగా ఈ పరిస్థితి నెలకొంది, ఉపాధ్యాయులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోక పోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇటీవల కాలంగా పాఠశాల ఇరువైపులా సిసి రోడ్లు వేసి ఎత్తు లేపడంతో వర్షపు నీరు వెళ్లేందుకు మార్గం లేక పాఠశాల ఆవరణలోకి వెళుతుంది, ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షపు నీరు పాఠశాలలోకి రాకుండా తగిన చర్యలు తీసుకొని ఆదుకోవాలని కోరుతున్నారు, వర్షం వచ్చిన ప్రతిసారి విద్యార్థులు బడినుండి ఇళ్లకు వెళ్ళిపోతున్నారు, విద్యార్థులు ఇళ్లకు వెళ్లి పోతుండడంతో ఉపాధ్యాయులు ఏమి చేయలేక పోతున్నారు, పాఠశాలను నిర్వహించడం కష్టంగా మారిందని తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.

## మైసమ్మవారికి బంగారు ఆభరణం కానుక



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని శ్రీశ్రీశ్రీ పర్వతాపూర్ మైసమ్మ అమ్మ వారికి భక్తురాలు బంగారు కానుక సమర్పించడం జరిగింది. బుధవారం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన అరుణ,హరినాథ్ దంపతులు మైసమ్మ దేవత తమ మొక్కులు తీరినందుకు కృతజ్ఞతగా భక్తితో రెండు తులాల బంగారు ఆభరణమును కానుకగా అమ్మవారికి సమర్పించుకున్నారు. ఈ ఆభరణమును ఆలయ కమిటీచైర్మన్ జగన్మోహన్ రెడ్డి,ఈఓ నరసింహులుకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది గోపాల్, మల్లేష్, రమేష్, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**కొల్లాపూర్ /కోడేరు, సూర్య న్యూస్:** పాన్‌గల్ మండలం చిక్కేపల్లి గ్రామానికి చెందిన పిక్కలి చెన్నమ్మ బైక్ ప్రమాదంలో గాయ పడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పిక్కలి చెన్నమ్మ ని పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వైద్యులను కోరారు. కార్యక్రమంలో ధనుంజయ రెడ్డి, మాజీసర్పంచ్ బాలస్వామి యాదవ్, గ్రామ అధ్యక్షుడు వెంకట్ రాముడు, ఎండి ఖాదర్ బాషా, ముంతరాముడు, ముంత స్వామి, ముంత నరసింహస్వామి, ఎనుముల జంపయ్య ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కబడ్డీలో ప్రతిభ, రాష్ట్రస్థాయిలో ఎంపిక



**రేవల్లి సూర్య న్యూస్ :** ప్రభుత్వ పాఠశాల లో చదువుతు కబడ్డీ ఆటలో విశేష ప్రతిభ కనబరిచిన పదవ తరగతి పావని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై, పాఠశాలకు ,తల్పునూర్ గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. తల్పునూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని పావని ఇటీవల జరిగిన మండల స్థాయి, జిల్లా స్థాయి టోర్నమెంట్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. ఈ విద్యార్థిని మెరుగైన రైడింగ్ నైపుణ్యాలు, పట్టుదలను గుర్తించిన రాష్ట్ర స్థాయి కబడ్డి ఎంపిక కమిటీ, రాబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్ షిప్ లో పాల్గొనేందుకు ఈ విద్యార్థిని ఎంపిక చేయడం జరిగింది. ఎంపిక చేయడం పట్ల మండల విద్యాధికారి బాల్ రెడ్డి, రేవల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గ్రామస్తులు సతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థిని కి అభినందనలు తెలిపారు.

# బడి బయట పిల్లలకు వెలుగు చూపుతున్న పెద్దకొత్తపల్లి మండల సిఆర్‌పిలు

### - క్లస్టర్ రిసోర్స్ పర్సన్ల సేవలు ప్రశంసనీయం. జిహెచ్‌ఎం జియావుద్దీన్



**పెద్దకొత్తపల్లి సూర్య న్యూస్ :** గ్రామ వీధుల్లో అడుగుపెడితే కనిపించేది స్లేట్ పట్టుకున్న చిన్నపిల్ల కాదు, చేతిలో పనిముట్టు పట్టుకున్న బాలుడు. కానీ ఆ దృశ్యం మారాలని కృషి చేస్తున్నవారు. పెద్దకొత్తపల్లి క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు (సీఆర్పీలు).ఇంటి వద్దే పనిచేస్తున్న, చదువు మానేసిన పిల్లలను గుర్తించి చదువుకి తిరిగి రా బాబు, భవిష్యత్తు నీది అని ప్రోత్సహించే ఈ సిఆర్పిల కృషి అభినందనీయమైంది. ఒకప్పుడు పాఠశాల బాట మానేసిన మరికల్ గ్రామానికి చెందిన పుట్ట రామును సీఆర్పీ మురళి తల్లిదండ్రులను ఒప్పించి ఓపెన్ స్కూల్లో చేర్చిన ఘటన గ్రామంలో చర్చనీయాంశమైంది. పిల్లాడు బడికి వెళ్ళకపోతే భవిష్యత్తు చీకట్లో కలిసిపోతుంది అని చెప్పిన మాటలే ఇప్పుడు రాముకు మార్గదర్శకం అయ్యాయి.సీఆర్పీలు కేవలం పాఠశాల పర్యవేక్షకులు కాదు వారు నిజమైన విద్యా సైనికులు. మండలంలోని ప్రతి గ్రామాన్ని తిరిగి, బడి బయట ఉన్న ప్రతి చిన్నారిని గుర్తించి, వారి భవిష్యత్తును మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగితాల రిపోర్టుల కంటే, పిల్లల నవ్వులు, పాఠశాల గుమ్మం దాటే వారి అడుగులు వీటినే నిజమైన ఫలితాలుగా భావిస్తున్నారు.విద్యే సమాజాన్ని మార్చగల శక్తి అని నమ్మిన ఈ సీఆర్పీలు, తమ కృషితో ఆ నమ్మకాన్ని నిజం చేస్తున్నారు. పాఠశాలలతో అనుబంధం పెంచుతూ, గ్రామాల్లో విద్యా వాతావరణాన్ని సజీవంగా ఉంచుతూ, ప్రతి బడి బయట పిల్లలో కొత్త ఆశను నింపుతున్నారు.వారి నిస్వార్థ సేవలకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో ప్రజలు చెబుతున్నారు. మా పిల్లాడు బడికి వెళ్ళేలా చేసినది ఆ సీఆర్పీ గురువే. ఆయన లేకపోతే మా పిల్ల భవిష్యత్తు తెలియదుఅని.విద్యా రంగంలో నిశ్శబ్ద విప్లవం సృష్టిస్తున్న ఈ క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు పాఠశాలల్లో పిల్లలు మళ్లీ గళమెత్తే వరకు విశ్రమించని ఉద్యోగులుగా ప్రజల్లో గుర్తింపు పొందుతూ, అందరి మన్ననలు పొందుతున్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని రాష్ట్ర మానిటరింగ్ టీం డాక్టర్ వెంకటయ్య గౌడ్, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్ తెలిపారు. మంగళవారం కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో పశువులకు టీకా వేసి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ వరకు గాలి కుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నమని తెలిపారు. గాలి కుంటు వ్యాధి సోకితే పశువులలో ఉత్పాదక శక్తి, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గిపోతుందన్నారు, గాలికుంటు వ్యాధి నివారణకు ఉచితంగా వేస్తున్న టీకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు, గాలికుంటు వ్యాధి తీవ్రత అధికమైతే పశువులు మరణించే అవకాశం ఉంటుందని, దీనిని మొదటి దశలోనే గుర్తించి పశు వైద్య అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ భాస్కర్ రెడ్డి, మండల పశు వైద్య అధికారి డాక్టర్ నాగరాజ్, సిబ్బంది జె వి ఓ రాజు, ప్రణీత, ఆంజనేయులు, బాలరాజు ఉన్నారు.

## బాల్య వివాహాలను రూపుమాపాలి : అడిషనల్ కలెక్టర్ యాదయ్య



**గోపాలపేట సూర్య:** బాల్య వివాహాలు దురాచారమని ప్రతి ఒక్కరు బాధ్యతలు తీసుకొని రూపుమాపాలని అడిషనల్ కలెక్టర్ యాదయ్య అన్నారు మంగళవారం మండల కేంద్రం లోగ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేది సామాజిక దురాచారామని దీనిని ప్రతి ఒక్కరు బాధ్యత గా తీసుకొని రూపుమాపాలని బాల్య వివాహాలు అనేవి ఆడపిల్లల అభివృద్ధిని అడ్డుకునే చర్యని దానివల్ల ఆడపిల్లలకు అనారోగ్య సమస్యలు ఏర్పాటు కాకుండా గృహ హింస ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు బాల్య వివాహా లు చేయకూడదని అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు వయసు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని సూచించారు జిల్లాలోని బాలబాలికల అందరి కోసం మిషన్ వాసల్య అనే పథకం కింద బాల్ రక్షణ భవన పనిచేస్తుందని రక్షణ అవసరమైన పిల్లలకు వసతి నిమిత్తం బాలసదనం ఉన్నదని తెలియజేశారు బాల్య వివాహం చేస్తున్నారని సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కు సమాచార అందించాలని 14 సంవత్సరాల పిల్లలు కచ్చితంగా చదివించాలని పనులలో పెట్టుకోకూడదని సూచించారు బడి మధ్యలో మానేసిన పిల్లలపై ప్రత్యేక దిగా పెట్టి వారిని తిరిగి చదువుకున్నట్టుగా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆయేషా అంజన్ బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ లక్ష్మమ్మ ఐసిడిఎస్సి సూపర్వైజర్ ఈదమ్మ హెచ్ఎం రాందేవ్ రెడ్డి ఎస్ఎంసి చైర్మన్ వెంకటమ్మ ఎం పి ఓ భవాని అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్స్ గ్రామస్తులు ఉన్నారు.

## పాలమూరు విశ్వవిద్యాలయానికి మరో గౌరవం

### - వాలీ బాల్ ప్లేయర్స్ విత్ డేటా డ్రైవెన్ పుస్తక రచనకు పేటెంట్



**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం వ్యాయామ విద్యా విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వై. శ్రీనివాస్ కస్టమైజ్డ్ మల్టీమొడాలిటీ ట్రైనింగ్ సిస్టం ఫర్ యంగ్ వాలీబాల్ ప్లేయర్స్ విత్ డాటా డ్రీవన్ మోనిటరింగ్ అనే అంశంపై యుటిలిటీ పేటెంట్ పొందారు. ఈ విశిష్ట విజయాన్ని సాధించినందుకు మంగళవారం పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు అభినందించారు. డాక్టర్ వై. శ్రీనివాస్ గతంలో కూడా వ్యాయామ విద్యా రంగంలో రెండు పుస్తకాలు రచించి ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ పేటెంట్ సాధన ఆయన నిరంతర పరిశోధనాత్మక కృషికి, వినూత్న ఆలోచనలకు నిదర్శనంగా నిలుస్తుందని ఉపకులపతి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో ఇలాంటి పరిశోధనాత్మక పుస్తకాలు, పేటెంట్లు మరింతగా వెలువడేలా అన్ని విభాగాలను ప్రోత్సహించడమే విశ్వవిద్యాలయ లక్ష్యమని అన్నారు. ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి పేటెంట్లు, పబ్లికేషన్లు విశ్వవిద్యాలయానికి ఉన్నత స్థాయి న్యాక్ గ్రేడ్ సాధనలో కీలక పాత్ర పోషిస్తాయి. అధ్యాపకులు పరిశోధనలో, నూతన ఆవిష్కరణల్లో మరింత చురుకుగా పాల్గొనాలని విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంలో విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆదేర్ల కరుణాకర్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ విజయలక్ష్మి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికాంత్, న్యాయ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ భూమయ్య, విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ రామ్మోహన్ తదితరులు డాక్టర్ వై. శ్రీనివాస్ ను అభినందించారు. పాలమూరు విశ్వవిద్యాలయం విద్యా విభాగం నుంచి వచ్చిన ఈ పేటెంట్ విశ్వవిద్యాలయానికి మరొక ప్రతిష్ఠాత్మక గుర్తింపు తీసుకువచ్చింది.

## ఈర్లదీన్నేలో తొలి ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం



**పెబ్బేరు సూర్య న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా సొంతింటి నిర్మాణం కోసం కళలు గన్న కుటుంబాలు నేడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో వారి సొంతింటి కలలను నెరవేర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మేఘా రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు నూతన వస్త్రాలు పంపించగా పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. వనపర్తి నియోజకవర్గం పెబ్బేరు మండలం ఈర్లదిన్నె గ్రామంలో నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గృహ నిర్మాణం చేసుకున్న కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు అనుభవించారని బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఖర్చుతో సొంతింటి కల సహకారం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో బిట్టు వెంకటేష్,ఎంపీఓ రోజారెడ్డి,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,సురేందర్ గౌడ్,బూరమోని రాములు యాదవ్,యుగంధర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,భాను ప్రకాష్ రెడ్డి,రాములు,వినయ్ కుమార్,సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బుచ్చారెడ్డి,రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా మస్జీద్, పంట పొలాలకు బాటను విడిపించాలి

### తహసిల్దార్ జె కె మోహన్‌కు వినతి పత్రం అందించిన ముస్లిం సోదరులు

### మాట్లాడిన ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి జబ్బార్



**మదనాపురం సూర్య:** మదనాపురం మండలంలోని తిరుమలాయ పల్లి గ్రామ శివారులో ఉన్న మదనాపురం ముస్లిం సోదరుల ఈద్గా మస్జిద్ స్మశానవాటికకు, రైతుల పంట పొలాలకు బాటను విడిపించాలని మదనాపురం జామే మసీద్ కమిటీ సభ్యులు తాసిల్దార్ జీకే మోహన్ కు ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి జబ్బార్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు వినతి పత్రం అందించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి జబ్బార్ మాట్లాడారు.100 సంవత్సరాల క్రితం నుంచి ముస్లింల ఈద్గాకు,రైతుల పంట పొలాలకు బాట ఉండేనన్నారు.రైల్వే అధికారులు అట్టి బాటలో రైలు పట్టాలను అడ్డంగా వేసి మూసేశారన్నారు.ప్రభుత్వ రికార్డు పూర్వకంగా నక్షలో బాటకు సులువుగా ఉందని వెల్లడించారు.అధికారులు కొలతలు చేయించి ముస్లింలు ఈద్గా దగ్గరకు వెళ్లేందుకు,రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు బాటను విడిపించి అందరికి బాసటగా నిలవాలని కోరారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకట్రాములు,ముస్లిం మైనారిటీ నాయకులు రావుఫ్, అంజద్ అలీ, జామే మస్జిద్ కమిటి అధ్యక్షులు గౌసుద్దిన్, వైస్ ప్రెసిడెంట్ సుల్తాన్, ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా,కోశాధికారి రఫీక్,టికె కురుమన్న, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేదాకా జోగులాంబ గద్వాల జిల్లా పోరాటంలో ముందుండాలి : జిల్లా అఖిలపక్ష నాయకులు



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** ఈనెల 9వ తేదీన గద్వాలలో బీసీ సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ జిల్లాకేంద్రంలోని జన సమితి కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ అన్ని కుల సంఘాలను కలుపుకొని పోవాలని బీసీ సదస్సును విజయవంతం చేయడానికి ఆయా మండలాల్లో ప్రచారం నిర్వహించాలని 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేదాకా జోగులాంబ గద్వాల జిల్లా పోరాటంలో ముందుండాలని జిల్లాను తెలంగాణను సాధించినట్టే 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవాలని ఆ దిశగా కలిసొచ్చే అన్ని శక్తుల్ని కలుపుకొని పోవాలని ముఖ్యంగా కుల సంఘాల నాయకులు వారి జనాభాకు దామాషా లెక్కన భవిష్యత్తులో రిజర్వేషన్లు సాధించుకోవడానికి సిద్ధంగా కావాలని ప్రభుత్వాలు 42 శాతమే రిజర్వేషన్ ప్రకటించాయని జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పొందాలని కనీసం ప్రభుత్వాలు ప్రకటించిన ఈ 42 శాతానికైనా పోరాడటా నికి సిద్ధం కావాలని తొమ్మిదో తారీఖున వాల్మీకి భవనంలో ఈ సమావేశం ఉంటుందని వారు ప్రకటించారు.

# ధన్వాడలో ఈదురుగాలులతో భారీ వర్షం

**- వరి, పత్తి పంటలకు తీవ్ర నష్టం పరిహారం కోరుతున్న రైతులు**



**ధన్వాడ సూర్య న్యూస్:** మండలంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ధన్వాడలోని ప్రధాన రహదారులు వర్షపు నీటితో పంట పొలాలు వరి పత్తి పంటలు నిండిపోయాయి. ధన్వాడ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వర్షం తీవ్రప్రభావం చూపింది. ఎక్కువప్రాంతాలు ఎక్కువ నీటమునిగిపోయాయి. పలుచోట్ల చెట్లు కూలిపోయాయి. ఈ అకాల వర్షం కారణంగా చేతికొచ్చిన వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటలు తడిసి నేలమట్టమయ్యాయి. పత్తి మొక్కలు ఈదురుగాలులకు కొట్టుకుని కూలిపోయాయి. వర్షం వల్ల పంటల్లో కిందపడి మొలకెత్తే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. “ఏడాది పొడవునా శ్రమించి పండించిన పంట ఒక వానతో నాశనమైంది. అప్పులు తీర్చుకునే పరిస్థితి లేదు” అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వారు ప్రభుత్వాన్ని ఉద్దేశించి పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులు గ్రామాల్లో నష్టాన్ని పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు వర్షపోటు ప్రాంతాలను సందర్శించి రైతులకు ధైర్యం చెప్పారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం, వచ్చే 24 గంటల్లో కొంతమేర వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేసింది.

# పీజీ సెంటర్‌లో కొత్త భవనాలను తక్షణమే ప్రారంభించాలి: కురువ పల్లయ్య బిఆర్ఎస్వి నాయకులు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలోని పీజీ సెంటర్ అభివృద్ధిపై పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ రమేష్ బాబు దృష్టి సారించాలని కోరుతూ బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మంగళవారం మహబూబ్‌నగర్‌లోని యూనివర్సిటీ రిజిస్ట్రార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ, గద్వాల పీజీ సెంటర్‌లో కొత్త అకాడమిక్ బిల్డింగ్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. విద్యార్థులకు క్లాస్ రూములు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున, కొత్త అకాడమిక్ భవనాన్ని తక్షణమే ప్రారంభించి, క్లాసులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, నిర్మాణం పూర్తయిన బాస్కెట్ బాల్ కోర్టును కూడా త్వరగా ప్రారంభించాలని వారు రిజిస్ట్రార్‌ను కోరారు.గద్వాల ప్రాంత విద్యార్థుల ఉన్నత విద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పీజీ సెంటర్‌లో సైన్సు కోర్సులను కూడా తక్షణమే ప్రవేశపెట్టాలని బిఆర్ఎస్వీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో పాలమూరు యూనివర్సిటీ తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమలత తదితరులు పాల్గొన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఈ అంశాలపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# విద్యార్థుల భవిష్యత్తుపై ఆర్టీసీ నిర్లక్ష్యం : పర్దిపురంలో రోడ్డుపై బైఠాయించి విద్యార్థుల నిరసన





**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మున్సిపాలిటీ పరిధిలోని పర్దిపురం స్టేజి వద్ద నిత్యం పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. బస్సులు ఆపకపోవడం, సమయానికి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రోడ్డెక్కి నిరసన ప్రదర్శన చేశారు.పర్దిపురం స్టేజి మీదుగా వెళ్లే బస్సులన్నీ ఇతర ప్రాంతాల నుండి ప్రయాణికులతో నిండి వస్తున్నాయి. దీంతో విద్యార్థులను ఎక్కించుకోవడానికి బస్సులు ఆపడం లేదు.ఒకవేళ ఆపినా, కిక్కిరిసిన బస్సుల్లో విద్యార్థులు ఫుట్‌బోర్డులపై వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది.పాఠశాల సమయాల్లో కేవలం విద్యార్థుల కోసమే ప్రత్యేకంగా ఒక బస్సును నడపాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు.ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే మా పిల్లలు రోజు బడికి వెళ్లాలంటే ఇబ్బంది పడాల్సి వస్తుంది. వారికి సమయానికి బస్సు సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ఆర్టీసీపై లేదా? మా డిమాండ్‌ను వెంటనే నెరవేర్చాలి.” ఒక విద్యార్థి తల్లిదండ్రుల ఆవేదనతో మాట్లాడారు. రోడ్డుపై నిరసన చేసే సమయంలో వారు నినాదాలు చేస్తూ, రాస్తారోకో కారణంగా రోడ్డుపై వాహనాల రాకపోకలు నిలిచిపోయి, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.తెలంగాణ ఆర్టీసీ అధికారులు విద్యార్థుల సమస్యల పట్ల ఏ మాత్రం బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు ఇప్పటికైనా పర్దిపురం విద్యార్థుల సమస్యను సీరియస్‌గా తీసుకుని, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ప్రజలు, విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. లేదంటే ఆందోళన మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు.

## రెండు రోజుల్లో కూతురు పెండ్లి, కానీ ఇంతలో రోడ్డు ప్రమాదం : పెళ్లికూతురు, తండ్రికి నిమ్స్‌లో చికిత్స







**రేవల్లి(ఏదుల) సూర్య న్యూస్ :** పెళ్లి కల తో సందడి నెలకొన్నవేళ ఆ కుటుంబాన్ని తీరని విషాదం ఎదురైంది. మరో రెండు రోజుల్లో కూతురు పెళ్లి,పెళ్లి పనుల నిమిత్తం వనపర్తికి వెళ్లి వస్తుండగా తండ్రి, కూతుర్లకు రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి, వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామస్తుల సమాచారం. ఈ సంఘటన ఏదుల మండలంలోని చెన్నారం గ్రామ ప్రధాన రహదారిలో జరిగింది. ఎదుల మండలం అనంతపురం గ్రామానికి చెందిన కుమార రాముడు (57 ) తిరుపతమ్మ దంపతులకు నలుగురు కూతుర్లు, కొడుకున్నారు. ఈనెల 7న మూడో అమ్మాయి శిరీష (25) తెల్కపల్లి గౌరారంకు చెందిన ఓ వరుడుతో కుదిరింది.పెళ్లి పనుల నిమిత్తం తండ్రి కూతుర్లు ఇద్దరు కలిసి సోమవారం వనపర్తి కి వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వస్తుండగా, చెన్నారం గ్రామం వద్ద వీళ్ళు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా, ఎదురుగా వచ్చిన పాల ఆటో అతిగా వేగం తో వచ్చి బలంగా బైకును ఢీకొంది. ప్రమాదంలో తండ్రి తలకు బలమైన గాయం కాగా, పెళ్లి కూతురికి కుడికాలు విరిగి తీవ్ర అంతర్గత్త గాయాలన్నట్లు తెలుస్తుంది.వెంటనే స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం తండ్రి ఐసియూ లో, కూతురు చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. ప్రమాదానికి కారణమైన ఆటోను, డ్రైవర్ని పట్టుకొని విచారణ జరుపుతున్నట్లు రేవల్లి ఎస్ఐ రజిత తెలిపారు.

## పేటలో టిప్పర్లు ఓవర్ స్పీడ్‌తో వెళ్తున్నాయి!

### - సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకొని సీజ్ చేయాలి

### - కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ డిమాండ్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలో నేడు గోవా హైవే పైన ప్రయాణిస్తున్న ఓవర్ లోడ్ టిప్పర్లు విపరీతంగా అతివేగంగా ప్రయాణించడం వల్లనే వేలాది మంది ప్రాణాలను గాలో కలుస్తున్న సంఘటనలు జరుగుతున్నవి నారాయణపేట జిల్లాలో ముందస్తుగ, జిల్లా రవాణా శాఖ అధికారులుపోలీసు అధికారులు రెవెన్యూ అధికారులు కలిసి నివారించాలని డిమాండ్ చేస్తున్నానమని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ డిమాండు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో టిప్పర్ల వ అతివేగం వల్ల మరణ మృదంగం మోగిస్తున్నది విలువైన ప్రాణాలు ప్రమాదాలకు గురై గాలో కలిసిపోతున్నాయని అయన మండపడ్డారు అనేకమంది క్షతగ్రతలు ఆయా దవాఖానాల్లో చికిత్స పొందుతున్నారని అన్నారు ఇది ఇలా ఉండగా నారాయణపేట జిల్లా కేంద్రంలో కూడా ట్రాక్టర్ల బదులు టిప్పర్‌లు తమ తమ రవాణాకు వడుతుండడం వల్ల ఇసుక టిప్పర్ల వల్లగాని కంకరణ టిప్పర్ల గాని ఓవర్ లోడ్ ను సంబంధిత అధికారులు పరిశీలించకపోవడం వల్ల పట్టణ పరిసరాల్లో లోన అతివేగంగా టిప్పర్లు ప్రయాణం స్తుండడం వల్ల జిల్లా కేంద్రంలో ఇప్పటికే కొంత మంది టి ప్పర్ల ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయరన్నారు ఇప్పటికైనా అధికారులు ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొవాలని డిమాండు చేశారు.

## కారును ఢీకొన్న లారీ. పలువురికి గాయాలు.





**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండలం పదర గ్రామానికి చెందిన రమ్య ఆనంద్ లు మంగళవారం హైదరాబాద్ కు కారులో వెళ్ళుతుండగా అచ్చంపేట పరిధిలోనిహాజీపూర్ గ్రామ సమీపంలో హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారిపై రమ్య ఆనంద్ లు ప్రయాణిస్తున్న కారును లారీ ఢీకొట్టడంతో కారు లో ఉన్న ఇద్దరికి కాళ్లు విరుగడంతో హుటాయుటిన మెరుగైన చికిత్స కోసం కల్వకుర్తి సమీపంలోని యెన్నం హాస్పిటల్ కు కుటుంబ సభ్యులు తరలించారు. సమాచారం అందుకున్న అచ్చంపేట పోలీసులు సంఘటన స్థలం చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా



**గండీడ్ మేజర్ న్యూస్ :** గండీడ్ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి గుండప్ప అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. గండీడ్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1999- 2000 సంవత్సరం పదవ తరగతి చదివిన తోటి స్నేహితులు ఆయన పార్థివ దేహానికి నివాళు లర్పించి వారి కుటుంబానికి అండగా నిలిచి 39 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుముడాల చెన్నయ్య, రాములు, జనార్ధన్ రెడ్డి, శ్రీకాంత్, సాజిద్, మహేందర్, రవి, నర్సిములు, వెంకటయ్య, శంకర్, సురేందర్ గౌడ్,గంగాధర్ రెడ్డి, శ్రీనివాసులు, కేశవులు, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**కృష్ణ సూర్య న్యూస్ :** మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ,మాజీ జడ్పీటీసీ తనయుడు శివరాజ్ పాటిల్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ వై.శివప్ప , బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను పరామర్శించారు. ఇటీవల హరిష్ రావు తండ్రి తన్నీరు సత్య నారాయణ మరణించిన సందర్భంగా హైదరాబాద్లోని వారి నివాసంలో కృష్ణ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా మాజీ మంత్రి ని కలిసి వారి తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుతూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్,మల్లారెడ్డి,గుడేబల్లూర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు సంతోష్ కుమార్, నాయకులు బసన్న గౌడ, భీమ్, నరేష్,వెంకటేష్ ,సీనియార్ నాయకులు పాల్గొన్నారు.

## వరి కొత్త రకం వంగడాలతో అధిక దిగుబడి



**గండీడ్ మేజర్ న్యూస్ :** వరి కొత్త రకం వంగడాల సాగుతో అధిక దిగుబడి వస్తుందని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, మహబూబ్ నగర్ జిల్లా సమన్వయకర్త, శాస్త్రవేత్త అర్చన అన్నారు. మంగళవారం రంగారెడ్డి పల్లి గ్రామంలో రైతులు పండించిన కేఎన్ఎం 12472, కే ఎన్ఎం 12510, కేఎన్ఎం 7715, డబ్ల్యూజిఎల్ 1380, డబ్ల్యూజీఎల్ 1537 వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త రకం వరి పంట ఎకరానికి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, అగ్గి తెగులు, గింజ రంగు మారడం వంటి తెగుళ్ళను తట్టుకొని మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. రైతులు కొత్త రకం వరి పంటను వేయడానికి ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోనగారి రవీందర్ రెడ్డి, కేశవులు, రైతులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లి 10వ బెటాలియన్ బీచుపల్లి పోలీస్ పెట్రోల్ పంపులో మద్యం సేవించి దౌర్జన్యం



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రం బీచుపల్లి పదవ బెటాలియన్ పోలీస్ పెట్రోల్ బంక్ కు మద్యం సేవించి రౌడీ రాజకీయ నాయకుడు లోకేశ్వర్ రెడ్డి మేము జూపల్లి కృష్ణారావు మనుషులం ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోరా మాది కొల్లాపూర్ నియోజకవర్గం అని అక్కడ డ్యూటీలోఉన్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించి అసభ్య పదజాలంతో మర్యాద లేకుండా మాట్లాడుతూ కొట్టడానికి పైపైకి వెళ్లడం జరిగింది. ఒక ఉన్నతమైన పోలీస్ వ్యవస్థ నడిపించే పెట్రోల్ బంకులోనే ఈ విధమైన అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై చర్య తీసుకోవాలని కోరుతున్నారు. అక్కడ మహిళ సిబ్బంది కూడా ఉంటారు ఇలా ప్రవర్తించడం వల్ల చాలా ఇబ్బందికరంగా ఉంటుంది కావున తక్షణమే వారి పైన చర్య తీసుకోని నిందితులను కఠినంగా శిక్షించాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## వీరేష్ మృతికి కారణమైన వారిని పట్టుకోవాలి : పోలీసులకు ఆటో డ్రైవర్ల యూనియన్ వినతి

**ఐజ సూర్య న్యూస్ :** అయిజ మండలానికి చెందిన ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ స్కూల్ డ్రైవర్ల యూనియన్ సభ్యులు తమ సహచర డ్రైవర్ మాల వీరేష్ మృతికి కారకులైన వారిని తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అయిజ ఎస్సై కి వినతి పత్రం సమర్పించారు. అయిజ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు, మాలపేట కాలనీకి చెందిన ప్రైవేట్ స్కూల్ డ్రైవర్ అయిన మాల వీరేష్ (తండ్రి: ముకన్న) గత కొద్ది రోజుల కిందట బింగిదొడ్డి మార్గమధ్యంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మరణించిన విషయం తెలిసిందే. అయితే, ఈ సంఘటన జరిగి రోజులు గడుస్తున్నా, పోలీసులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని యూనియన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సాటి డ్రైవర్ మృతికి కారణమైన వ్యక్తులను పోలీసులు తొందరగా గుర్తించి, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని యూనియన్ సభ్యులు ఎస్సై ని మర్యాదపూర్వకంగా కోరారు. వీరేష్ కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. యూనియన్ వినతిపై స్పందించిన ఎస్సై కేసు దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

## పాము కాటుతో యువకుడు మృతి



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పాము కాటుతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ విషాద ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం అంబేద్కర్ కాలనీలో మంగళవారం చోటుచేసుకంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెబ్బేరు పట్టణానికి చెందిన పకీరయ్య కుమారుడు గంధం రవి(19) సోమవారం రాత్రి తన వరి పొలానికి నీళ్లు పెట్టి వస్తుండగా పాము కాటుకు గురయ్యారు.గమనించిన కుటుంబ సభ్యులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా..మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు.అక్కడ చికిత్స పొందుతూ గంధం రవి మృతి చెందాడని వైద్యులు తెలిపారు.యువకుడు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.కుమారుడి మరణంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## వరి పత్తి రైతులకు వర్షం దెబ్బ

### - సిసిఐ కొనుగోలు పరిమితిపై ఆవేదన





**ధన్వాడ సూర్యన్యూస్:** ధన్వాడ మండలం రైతు వై.రాజు (వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు) మాట్లాడుతూ "నిన్నటి భారీ వర్షంతో ధన్వాడ మండలంలో పత్తి వరి పంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. చాలా కష్టపడి వేసిన పంట నీటమునిగి నష్టపోయింది. ఈ నష్టాన్ని గుర్తించి, అధికారులు వెంటనే పంటనష్టం అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలి," అని ఆయన తెలిపారు. అదే సమయంలో ఆయన సిసిఐ కొనుగోలు విధానంపై కూడా ఆవేదన వ్యక్తం చేశారు. "గతంలో సిసిఐ ఒక్క ఎకరాకు సుమారు 12 క్వింటాళ్లు పత్తి కొనుగోలు చేసేది. కానీ ఇప్పుడు అదే ఎకరాకు కేవలం 7 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని చెబుతున్నారు. దీంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. ప్రభుత్వం, అధికారులు పాత విధానాన్ని కొనసాగించి, రైతులకు న్యాయం చేయాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాం," అని వై.రాజు అన్నారు. అలాగే ఆయన వర్షంతో నష్టపోయిన వరి పత్తి పంట పొలాలను వ్యవసాయ అధికారి పర్యవేక్షణ చేసి తక్షణ సహాయం అందించాలని కోరారు.

## పూటకో నిబంధన, రైతులతో సిసిఐ చెలగాటం

### ఏఎంసి మాజీ చైర్మన్ బండివేణు



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** పత్తి కొనుగోలు విషయంలో సిసిఐ పూటకో ఒక నిర్ణయం తీసుకుంటూ రైతులతో చెలగాటం ఆడుతున్నదాని నారాయణపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒకపక్క అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు సిసిఐ కఠిన నిబంధనలు విధించడం చూస్తూ ఉంటే రైతులు జీవితాలతో చెలగాటలాడుతు సీసీఐనిబంధనలు పత్తి రైతుల ఒక్కొక్కసారి ఒక్కొక్క విధానాన్ని ప్రకటిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. మొదట ఎకరానికి 12 క్వింటాళ్ల పరిమితి, కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్లతోనే ఇబ్బందులు పడుతుంటే ఉన్నట్టుండి నిన్న సోమవారం నుండి ఎకరానికి 7 క్వింటాల పరిమితి, తేమశాతం 8-12 పెట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఎడతెరిపి లేని వర్షాలతో తేమశాతం పెరగడంతో సీసీఐ కేంద్రాల్లో పత్తిని అమ్ముకునే పరిస్థితి లేదని అన్నారు.తద్వారా కనీస మద్దతు ధర కూడా నోచుకోలేనీ పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికే ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకు ఆగమాగం అవుతుంటే పుండు మీద కారం చల్లినట్టు జిన్నింగ్ మిల్లర్లు తమ సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 6 నుంచి కొనుగోళ్లు నిలిపి వేస్తున్నట్లు ప్రకటించడం చూస్తూ ఉంటే రైతులకు ఏమి న్యాయం చేస్తారని అన్నారు.రైతుకు న్యాయం చేసేందుకు తడిసిన పత్తి మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతుని ఆదుకోవాలని కోరారు.

## పదవి విరమణ సన్మాన మహోత్సవం



**మహమ్మదాబాద్ సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని జిల్లా పరిషత్‌బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న కరోలిన్, (ఎస్ఏజీవశాస్త్రం) ఉపాధ్యాయుడు గవిని శ్రీనివాసులు,(ఎస్ ఏ తెలుగు)బుధవారం నాడు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయులు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చేపట్టినప్పటి నుంచి రిటైర్డ్ అయ్యేవరకు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ విద్యాని అందించారని వీరి సేవలు వినియోగించుకున్న విద్యార్థులు ఏనాటికి మర్చిపోరని అన్నారు, ఉద్యోగం పొందిన ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సర్వసాధారణం మీరు ఆయురారోగ్యాలతో ఉండాలని పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ పాండురంగారెడ్డి, పీఆర్‌టీయుటీఎస్ మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు బీజం భీంరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాస్ తిరుపతి రెడ్డి, శంషీర్,పిడి శ్రీనివాస్ రెడ్డి,విజయ భాస్కర్‌రెడ్డి, వసంత రాణి, యాదమ్మ, ప్రభు,హుస్సేన్,సరళ, అనంతయ్యగుప్త, విజయనందరెడ్డి, రాంలాల్, కుటుంబ సభ్యులు ప్రేమ్ సాయి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
5 నవంబరు 2025

## ఏడు క్వింటాళ్ల నిబంధన ఎత్తివేయాలి

### సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా డిమాండ్



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** రైతులకు ఇబ్బందులు కలిగించేలా భారత పత్తి సంస్థ (సీసీఐ) విధించిన ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి కొనుగోలు పరిమితి నిబంధనను తక్షణమే ఎత్తివేయాలని సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా డిమాండ్ చేశారు. మంగళవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ, గతంలో మాదిరిగా ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోలు చేయాలని సీసీఐ అధికారులను కోరారు. నర్సింహా తెలిపారు, ఈ సంవత్సరం సీసీఐ అధికారులు తేమ, నాణ్యతతో పాటు ఏడు క్వింటాళ్ల పరిమితి వంటి కొత్త నిబంధనలు పెట్టి రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. వర్షాల కారణంగా పత్తి దిగుబడి స్వల్పంగా తగ్గింది. ఈ పరిస్థితుల్లోనూ రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు ఇలాంటి పరిమితులు విధించడం అన్యాయం అని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సీసీఐ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం అనుకూలిస్తే ఎకరాకు 12 నుండి 15 క్వింటాళ్ల వరకు పత్తి పండుతుంది. కాబట్టి పాత విధానాలను కొనసాగించి, ఎకరాకు కనీసం 12 క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోలు చేయాలని ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి అని నర్సింహా పేర్కొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి, ఆంజనేయులు తెలిపారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ మోదుగు పూర్ణ జనార్దన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మొ%శీ%థ తుఫాను వల్ల వరి, పత్తి, మొక్కజొన్న చేతికి వచ్చిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన ఆర్డీవోకు వివరించారు, ఆరు కాలం పండించిన పంట నీటిలో కొట్టుకుపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, నష్టపోయిన రైతులకు ఎకరాకు 30వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్ రెడ్డి మాట్లాడుతూ పత్తి రైతులకు కంపాస్ కిసాన్ యాపు ను రద్దుచేసి ఏ షరతులు లేకుండా రైతుల వద్ద సిసిఐ ద్వారా పత్తిని నేరుగా కొనుగోలు చేయాలని ఆయన కోరారు, వినతి ఇచ్చిన వారిలో సిపిఎం జిల్లా నాయకులు ఏపీ, మల్లయ్య, పీ, పరశురాములు, రైతు సంఘం నాయకుడు కిషోర్, టీ, చెన్నయ్య, పర్వతాలు, బీరయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

## శివాజీవిగ్రహప్రతిష్టాపనకుఐక్యంగా కృషిచేద్దాం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** శివాజీ సామ్రాట్ విగ్రహ ప్రతిష్టాపనకు ఐక్యంగా కృషి చేద్దామని జాజాపూర్ హిందూ సమాజ్ సభ్యులు, విగ్రహ కమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ లో సామ్రాట్ శివాజీ విగ్రహ కమిటీ సమావేశం శ్రీ అంబా భవాని మాత దేవాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాట్ శివాజీ మహారాజ్ విగ్రహాన్ని జాజాపూర్ గ్రామంలో స్థాపించాలని హిందూ సమాజ్ సభ్యులు ఏకతాటిపై నిర్ణయాన్ని తీసుకున్నమని అన్నారు. విగ్రహ స్థాపన మా లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం సామ్రాట్ శివాజీ విగ్రహ స్థాపన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా ఆలుగడ్డ రవి ఉపాధ్యక్షులుగా మల్లేష్ కార్యదర్శులుగా క్యాతంపల్లి రవి మండికి ఆనంద్ కోశాధికారులుగా కుమ్మరి వెంకటేష్ చంద్రమోహన్ లతోపాటు కార్యవర్గ సభ్యులుగా కుమ్మరి లక్ష్మణ్ ఈడికి నవీన్ సిరిగిరి శ్రీధర్ కోళ్ల విజయ్ కురువ మల్లేష్ అశోక్ కూర శివ క్యాతంపల్లి ఆనంద్ అనిల్ కన్నా అరిగే అనిల్ మన్నె మల్లేష్ లను ఎన్నుకొన్నారు ఈ కార్యక్రమంలో జాజాపూర్ హిందూ సమాజ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మేకల అపహరణ కేసు నమోదు.

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికల్ గ్రామానికి చెందిన వసంత సత్యనారాయణ మేకలు అపహరణకు గురయ్యాయి. మంగళవారం ఎస్సై తెలిపిన వివరాలు సోమవారం రాత్రి సత్యనారాయణ తన మేకల దొడ్డిలో మేకలను కట్టివేసి తెల్లవారుజామున 5 గంటలకు చూసుకోగా మేకల మందలో నుండి 25 మేకలు కనిపించకపోవడంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.

## జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తి కొనుగోళ్లు చేయాలి

### - జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణ పేట జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సూచించారు. తెలంగాణ కాటన్ జిన్నింగ్ మిల్లుల సంఘం ఈ నెల 6 మార్కెట్ యార్డులలో మిల్లులు మరియు ప్రైవేట్ కొనుగోళ్లను మూసివేయాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో నారాయణ పేట జిల్లా లోని జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 7 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, వాటిలో ఇప్పటివరకు 5 మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోళ్లు జరుగుతున్నాయని, పత్తి రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మిగతా 2 మిల్లులలో కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పత్తిని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సీసీఐ సంస్థ ప్రతినిధులను కోరారు. దీనిపై స్పందించిన సీసీఐ జిల్లా ప్రతినిధులు తమ ఉన్నతాధికారుల కు సమాచారం ఇస్తామని, తప్పనిసరిగా మిగతా రెండు మిల్లులలో కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి వస్తుందని, కపాస్ కిసాన్ యాప్ లో కూడా మొన్నటి వరకు 12 క్వింటాళ్ల లెక్కనే చూపించిందని, కానీ తాజాగా 12 క్వింటాళ్ల కు బదులు కేవలం 7 క్వింటాళ్ల లెక్క చూపుతోందని ఇది అటు రైతులకు, ఇటు పత్తి రైతులకు సమస్య గా మారిందని మిల్లర్లు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కొనుగోళ్లలో స్లాట్ బుకింగ్ పద్ధతిని కూడా ఎత్తివేయాలని మిల్లర్లు కోరారు. స్పందించిన రెవెన్యూ కలెక్టర్ అది కేంద్రం పరిధిలోని వ్యవహారమని ఏమీ చేయలేమని, కానీ ఈ సీజన్ లో కపాస్ కిసాన్ మొబైల్ యాప్, స్లాట్ గురించి జిల్లా రైతులకు అవగాహన కల్పిస్తే, వచ్చే సీజన్ లో రైతులకు స్లాట్ బుకింగ్ ఇంకా సులువు అవుతుందన్నారు. రైతులు మంచి నాణ్యత గల పత్తిని ఆరబెట్టుకొని 8% నుండి 12 తేమ శాతం ఉండేలా సి. సి. ఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చి మద్ధతు ధర పొందాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సిపిఓ యోగానంద్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని బాలామణి, అగ్నిమాపక శాఖ అధికారి సురేష్ రెడ్డి, ఎస్.ఐ. గాయత్రి, సీసీఐ ప్రతినిధులు అనూప్ మిశ్రా, శ్రీనివాస్ రావు, మార్కెట్ కార్యదర్శి భారతి, సూపర్ వైజర్ లక్ష్మణ్, మిల్లర్లు శ్రీనివాస్, పవన్ లాహోటీ, తమన్న, రాహుల్ జై, ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణపై దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్





**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసులు, దర్యాప్తు నాణ్యత, నేరల నియంత్రణ పై చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలుఅందించాలి అని ఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, పోలీస్ అధికారులంతా బాధ్యతగా పని చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, విసబుల్ పోలీసింగ్ విధులు నిర్వర్తించాలని తెలిపారు. నిషేధిత గంజాయి అక్రమరవాణా, మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు, అవి నిరంతరం పనిచేసే విధంగా మానిటర్ చేయాలని సూచించారు. దొంగతనల కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి లాంగ్ పెండింగ్ కేసులలోని నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా పరిధిలో మండల కేంద్రాల్లో ట్రాఫిక్ పోలీసులను నియమించి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని అలాగే ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను రాష్ గా నడుపుతూ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని సూచించారు. విలేజ్ పోలీసు అధికారులు గ్రామలలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ సామాజిక అంశాల పై అవగాహన కల్పించాలని తెలిపారు జిల్లా పోలీస్ వ్యవస్థ పటిష్టతపై దృష్టి సారించాలనీ, ప్రతి అధికారి తాను బాధ్యత వహిస్తున్న ప్రాంతంలో నేరాలు జరగకుండా కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సిఐ లు శివశంకర్, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, సైదులు ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాముడు, నవీద్, భాగ్యలక్ష్మి రెడ్డి, అశోక్ బాబు, రాజు, విజయ్ కుమార్, బాలరాజు, రమేష్, రాము, రాజశేఖర్, రమేష్, పురుషోత్తం, నరేష్, సునీత, సురేష్, విజయ్ భాస్కర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 17 ఎస్జీఎఫ్ కబడ్డీ క్రీడలు



**మద్దూరు సూర్య న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం పాఠశాల హెచ్ఎం సవిత అధ్వర్యంలో 69వ స్కూల్ గేమ్స్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి అండర్ 17 బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్ విజయవంతంగా ప్రారంభించినట్లు ఫిజికల్ డైరెక్టర్ వెంకటప్ప తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మద్దూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీధర్ హాజరై ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానానికి క్రీడలు ఎంతో ముఖ్యమని, మన జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో నిలుపలని కోరారు జిల్లా స్కూల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి హాజరై జిల్లా స్థాయి టోర్నమెంట్ మద్దూరు లో నిర్వహించడం అభినందనీయమని క్రీడాకారులు గత సంవత్సరము లాగా ఈ సంవత్సరం కూడా తెలంగాణలో ఛాంపియన్స్ గా నిలవాలని కోరారు. ఈ టోర్నమెంటులో ఉమ్మడి జిల్లా లో ని 5 జిల్లాలు పాల్గొనగా బాలికలలో నాగర్ కర్నూలు మొదటి బహుమతి, నారాయణపేట రెండో బహుమతి బాలుర విభాగంలో నారాయణపేట ప్రథమ బహుమతి నాగర్ కర్నూల్ ద్వితీయ బహుమతి సాధించింది . ఇక్కడ ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో పల్గొనవలసి ఉంటదన్నారు . ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రత్నయ్య, బాలరాజ్, అనంతసేన, రామకృష్ణ, సాయినాథ్, రవికుమార్, నర్సింలు, బసంత్ రెడ్డి, కృష్ణవేణి, బీరప్ప, రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు మొదలగువారు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీ చేసిన కాడ వెంకట్ రెడ్డి : మత్స్యకారులకు ఉపాధి అవకాశం



**మద్దూరు సూర్య న్యూస్ :** మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు మత్స్యశాఖ ఆధ్వర్యంలో కాచెరువుల్లో చేప పిల్లలను కొడంగల్ డెవలప్మెంట్ అధిక అథాటి అధికారి వెంకట్ రెడ్డి వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మత్స్యాభివృద్ధి పథకంలో భాగంగా లక్షల సంఖ్యలో చేప పిల్లలను ఉచితంగా పంపిణీ జరుగుతుంది అన్నారు. వీటిని చెరువుల్లో వదిలి చేపల పెంపకాన్ని ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. "రైతులు చెరువులు, కుంటలు, సాగు బావులను సద్వినియోగం చేసుకొని చేపల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు" అని అలాగే గ్రామీణ ప్రాంతాల్లో చేపల ఉత్పత్తి పెంచడమే కాకుండా, యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరగనున్నాయని ఆయన పేర్కొన్నారు. స్థానిక రైతులు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన ఉపాధి మరియు ఆదాయవృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారులు ఖాదర్ అహ్మద్, రెహమాన్, ఫీల్డ్ ఆఫీసర్ వర్ధన్, ఫిసరీస్ అసిస్టెంట్ అనిల్ ,మణికప్ప, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మరియు మాజీ జెడ్పిసి రఘుపతి రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్ది బీమప్ప,పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వీరేష్ గౌడ్, రమేష్ రెడ్డి, జంగం బాబు, అశోక్ గౌడ్ ,మత్స్య శాఖ అధ్యక్షులు పిల్ల గంట్ల వెంకటప్ప, జీడి.నర్సింలు, విష్ణు ,మహిపాల్, శ్రీనివాస్, విజయ్, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

## ఎకరాకు 14 క్వింటాళ్ల నుంచి ఏడు క్వింటాళ్లకు తగ్గించడం సరికాదు

### బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** తేమశాతం 20 వరకు కొనుగోలు చేయాలి. ఎకరాకు కనీసం 15 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని ఇదివరకు ఎకరాకు 14 క్వింటాళ్ల కొనుగోలు చేసిన సిసిఐ ఇప్పుడు ఎకరాకు ఏడు క్వింటాళు మాత్రమే కొనుగోలు చేయాలని నిబంధనలు విధించడం సరికాదని బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి సీ సీ ఐ నిబంధనలను మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. తేమశాతం 8 నుంచి 12 కంటే ఎక్కువ ఉంటే తీసుకోమని ఆంక్షలు విధించడంతో పత్తి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని 20 వరకు తేమ శాతం ఉన్న కొనుగోలు చేయాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించి కొనుగోలు వేగవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సంకాపురం గ్రామ పంచాయతీలో వ్యక్తిగత పనుల తనిఖీ చేసిన అధికారులు



**ఐజ సూర్య న్యూస్ :** అయిజ మండలంలోని సంకాపురం గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన వ్యక్తిగత పనుల ఫార్మ్‌పాండ్ పనుల పురోగతిని, నాణ్యతను పరిశీలించడానికి నిన్న ఉన్నతాధికారులు సందర్శించారు. గ్రామ అభివృద్ధి సంస్థ (ఎపిడి) శ్రీనివాస్ , జిల్లా శిక్షణ కేంద్రం (డిటిసి) విద్యాధర్ అయిజ మండలానికి వచ్చారు. సంకాపూర్ జీపీ పరిధిలోని వ్యక్తిగత పనులను, ఫార్మ్‌పాండ్ నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల అమలు తీరు, రికార్డుల నిర్వహణ మరియు లబ్ధిదారుల వివరాలను వారు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నిర్మాణాలలో నాణ్యత పాటించాలని, పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని వారు సంబంధిత అధికారులకు మరియు సిబ్బందికి సూచించారు. ఈ ఉన్నతాధికారుల తనిఖీ మండల అధికారుల పనితీరును అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. అధికారి అశోక్ ఉన్నారు.

## సొంత ఊరికి కొంత మేలు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** మానవుడు ఎంత ఎత్తుకు ఎదిగిన, కన్నతల్లి, సొంతూరు రుణం తీర్చుకోలేనిది అంటారు పెద్దలు,సొంత ఊరుపై ఉన్న మమకారంతో గ్రామ ప్రజలకు వివిధ రూపాలలో సహకారం అందిస్తుంటారు కొందరు. అలాంటి వ్యక్తే బడుగుల రవి.మండల పరిధిలోని చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బడుగుల రవి అనే యువకుడు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు తమ ఊరి రైతులు పండించిన ధాన్యం తడవకుండా ఉండేందుకు ఉపయోగపడే టార్పాలిన్(వాన కవర్)లను,మంగళవారం250మంది రైతులకు ఉచితంగా అందించి తన ఉదారతను చాటుకున్నాడు.బడుగుల రవిని గ్రామస్తులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు వంట సామాగ్రి పంపిణీ



**నర్వ సూర్య న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం కింద వంట సామాగ్రినీ తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారంగా మంగళవారం రోజు నర్వ మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో మరియు పాతర్చేడ్ గ్రామంలో నర్వ మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్ రెడ్డి, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో అంత సమాధులను పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజనం పథకం కి సంబంధించిన వంట సామాగ్రిని పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేయడం జరిగింది. నర్వ మండలంలో 20 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన వంట సామాగ్రి రావడం తో అందులో భాగంగా మంగళవారం రోజు నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మరియు పాతర్చేడ్ గ్రామంలో వంట సామాగ్రిని పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని బీసం చంద్రయ్య సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియునితో కలిసి భర్తను హతమార్చిన భార్య

### - వనపర్తి జిల్లా ఎస్పీ.రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి, సూర్య న్యూస్ :**నేరం చేసిన నేరస్తులు చట్టం నుండి తప్పించుకోలేరని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.మంగళవారం వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ రావుల గిరిధర్ మిస్సింగ్/ మర్డర్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ లో బిజ్జి.చెన్నమ్మ తన సోదరుడు కేకుల కురుమూర్తి అక్టోబర్ 25నుండి కనిపించడం లేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. డిఎస్పీ. వెంకటేశ్వరరావు నేతృత్వంలో సీఐ కృష్ణయ్య,టౌన్ ఎస్సై హరిప్రసాద్, చిన్నంబావి ఎస్సై.జగన్ మోహన్, వి.ఆర్ ఎస్ ఐ.రాము,టౌన్ సెకండ్ ఎస్సై శశిధర్ దర్యాప్తు ప్రారంభించారు.ఈ క్రమంలో భర్త తప్పిపోయాడని భార్య నాగమణి ఫిర్యాదు చేయాల్సింది పోయి నాగర్ కర్నూల్ లో నివాసం ఉంటున్న కురుమూర్తి సోదరి చెన్నమ్మ ఫిర్యాదు ఇవ్వడంపై పోలీసులకు అనుమానం కలగడంతో మిస్సింగ్ కేసు దర్యాప్తును ముమ్మరం చేశారు.కేకులమన్నెమ్మ (మృతుని భార్య) అదుపులో తీసుకొని విచారించగా,తమ అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడన్న కారణంతో ప్రియుడు బుల్లెట్ శ్రీకాంత్ అలయాజ్ నందిమల్ల శ్రీకాంత్ తో కలిసి భర్త కురమూర్తిని టవల్తో బిగించి ఊపిరాడకుండా హత్యకు పాల్పడ్డారని నేరం ఒప్పుకుంది.నిందితులను ఇద్దరినిఅదుపులోతీసుకొని విచారించగా అక్టోబర్ 25 మధ్యాహ్నం తాము హత్య చేసి, వాహనంలో శ్రీశైలం ప్రాజెక్టు పవర్ సమీపంలో కృష్ణ నీటిలో మృతదేహాన్ని పడేసామని ఒప్పుకున్నారు.అక్టోబర్ 2వతేది శ్రీశైలం కాలువ నీటిలో మత్స్యకారుల వలలకు గుర్తు తెలియని మృతదేహం చిక్కిందన్న సమాచారం అందించారు.దర్యాప్తు బృందం సంఘటన స్థలం చేరుకొని, కుటుంబ సభ్యులు తెలిపిన ఆనవాళ్ళ ప్రకారం ఆ మృతదేహం కేకుల కురుమూర్తిగా గుర్తించారు.నేరం ఒప్పుకున్నా వనపర్తి పట్టణానికి చెందిన నిందితులు మృతుడి భార్య కేకుల నాగమణి,ప్రియుడు నందిమల్ల శ్రీకాంత్ ను రిమాండ్ కు తరలించామని ఎస్పీ గిరిధర్ తెలిపారు.మర్డర్ కేసును చేదించిన ధర్యాప్తు బృందం అధికారులను,కానిస్టేబుల్ నవీన్ కుమార్ గౌడ్,శివాలను ఎస్పీ అభినందించి రివార్డులను ప్రకటించారు.

## రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలో గెలిచి మోడల్స్ ప్రశంస పత్రాలు పొందిన క్రీడాకారులు





**మక్తల్ సూర్య న్యూస్ :** సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్ష కార్యదర్శులు పంకజ్ సింగ్, మహేందర్ పాల్ సింగ్ కోసం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయకాంతరావు ఆధ్వర్యంలో ఈ నెల ఒకటి రెండు న యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో జరిగిన 10 వ రాష్ట్రస్థాయి రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో 28 జిల్లాల నుండి 450 మంది బాలబాలికలు పాల్గొనగా అందులో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి 72 మంది బాలబాలికలు ప్రధాన కార్యదర్శి బి.గోపాలము ఆధ్వర్యంలో ఆర్డినరీ సైకిళ్లతో పాల్గొని,ప్రతిభనుకనపరిచి ప్రశంసా పత్రాలు మెడల్స్ పొందినట్లు బి.గోపాలం తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే ఎక్కువ మంది సైకిలింగ్ రైడర్స్ ను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి పాల్గొనే విధంగా ప్రోత్సహించిన ప్రధాన కార్యదర్శి బి.గోపాలమును రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి , బి .విజయకాంతరావు ఘనంగా సన్మానించి, అభినందించారు. బి.గోపాలం మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి రోడ్డు స్పీడ్ సైకలింగ్ పోటీలలో 6 లక్షలు, 8 లక్షలు ,10 లక్షలు విలువగలమా రేసింగ్ సైకిల్ తో పాల్గొన్న బాల బాలికలు మాత్రమే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. మన వారు కేవలము మామూలు సైకిళ్లతో పోటీపడ్డారు ,అయినప్పటికీ ప్రతిభ కనబరిచి సర్టిఫికెట్స్, మెడల్స్ పొందినారు.రాష్ట్ర సైకిల్ పోటీలలో ప్రతిభ కనబరిచి సర్టిఫికెట్స్, మెడల్స్ పొందారు,ఈ కార్యక్రమంలో సైకిలింగ్ ఇండియా కోచ్లు డాక్టర్ మాక్స్వెల్, డాక్టర్ పాషా, దత్తాత్రేయ, విజయభాస్కర్ రెడ్డి, రమేష్, పాండు, పిడీలు, పీఈటీలు ఏ. రేణుక, ఎస్ .రమేష్ కుమార్, స్వప్న, త్రివేణి , దివ్యభారతి,వెన్నెల, అనూష, గాయత్రి, రాధమ్మ పాల్గొన్నారు.

# నర్వలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

### - 18 గ్రామాలకు 99,11,484 రూపాయలు అందజేత

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్





**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మంగళవారం రోజు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల ను పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్యకార, పాడి పరిశ్రమ,క్రీడా మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారంగా, కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో చెక్కులను పంపిణీ చేశారు. నర్వ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కుల పంపిణీ నర్వ మండల తహసిల్దార్ మల్లారెడ్డి, నర్వ మండల ఎంపీడీవో శ్రీనివాస్ పేదల మీదగా అందజేయడం జరిగింది. నర్వ మండలంలోని 18 గ్రామాలకు 9,911,484? తొంబై తొమ్మిది లక్షల పదకొండు వేల నాలుగు వందల ఎనభై నాలుగు రూపాయల చెక్కుల ను అందజేయడం జరిగింది. నర్వ (14), రాంపూర్ (4), కుమార్ లింగపల్లి (3), జంగం రెడ్డి పల్లి (2), లంకాల (4), యాంకి (3), నాగిరెడ్డిపల్లి (2), బెక్కరపల్లి (1), ఎల్లంపల్లి (3), పెద్ద కడుమూర్ (8), కొత్తపల్లి (6), కల్వాల్ (5), సీపూర్ (7), పాతర్చేడ్ (7), ఉందేకోడ్ (9), లక్కర్ దొడ్డి (6), జక్కన్న పల్లి (3), రాయికోడ్ (12), ఈ 18 గ్రామాలకు చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్వ మండల అధికారులు నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, చెక్కుల లబ్ధిదారులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు వాసవి క్లబ్ సేవలు : ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరీ రమేష్ బాబు



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సమాజంలోని అన్ని వర్గాలకు సామాజిక సేవలు అందిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరీ రమేష్ బాబు తెలిపారు. మంగళవారం తన నివాసంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ కల్వకుర్తి నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో సేవలు నిర్వహిస్తున్నామన్నారు. చేసిన సేవలకు రాష్ట్రపతి అవార్డు సైతం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కు లభించిందన్నారు. కల్వకుర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు మరింత ముందుకు తీసుకువెళ్లాలని రమేష్ బాబు కోరారు. సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షునిగా బాదం హరీష్, కార్యదర్శిగా గోవింద సంతోష్, కోశాధికారిగా మాచిపెద్ది రవి, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా బాదం సాయి లక్ష్మి, కార్యదర్శిగా గోవిందు మౌనిక, కోశాధికారిగా మాచిపెద్ది కల్పనలు 10,10 ఫాం ను ఎలెక్ట్ గవర్నర్ కల్మిచర్ల రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 లో క్లబ్ల ద్వారా సేవలను పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ కోశాధికారి కల్వ హరికృష్ణ మాట్లాడుతూ గతానికి భిన్నంగా సేవలను కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శివా జగదీశ్వర్, కల్మిచర్ల గోపాల్, చిదిరి శ్రీనివాస్, జూలూరు సత్యం, సంతోష్, అశోక్, మాజీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, కల్మిచెర్లస్రవంతి, అధ్యక్షుడు బాదం రాఘవేందర్, బాదం ధనలక్ష్మి, కార్యదర్శి నీలా కోటేశ్వర్, కోశాధికారి మాచి పెద్ది రవి, కల్పన, చిగుళ్ల పల్లి శ్రీధర్, కిషన్ తదితరులు ఉన్నారు.

## పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

**- బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి**



**వెల్దండ సూర్యన్యూస్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని. క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి వెంటనే ప్రభుత్వం. నష్టపరిహారం అందించాలని బిజెపి మండల అధ్యక్షుడు . యాదగిరి ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్. కార్తీక్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ. రంగు మారిన. వరి మొక్కజొన్న. పత్తి. మొలకెత్తిన ప్రతి గింజను. ప్రభుత్వమే కొనుగోలు చేయాలని. అదేవిధంగా పంటలు నష్టపోయిన రైతులకు.ఎకరాకు 30. వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు అదే విధంగా మండల పరిధిలోని పలు గ్రామాలలో పంటచేలను. తడిసిన ధాన్యాన్ని. పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి. బిజెపి నాయకులు మోహన్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ సభ్యులు చక్రవర్తి గౌడ్. బిజెపి మండల మాజీ అధ్యక్షులు బాలస్వామి. జర్నల్ సెక్రెటరీ. రవి. నాయకులు విష్ణు గౌడ్. వెంకటేష్. శ్రీశైలం. కొండల్. పెద్దయ్య.పరమేష్. శ్రీకాంత్. జైన్నయ్య. కృష్ణయ్య సైదులు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**- నిరుపేద కుటుంబానికి రూ.7 లక్షల ఎల్ఓసీ అందజేత**

**- కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు**



**వనపర్తిప్రతినిధి, సూర్యన్యూస్:** వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలం మానాజీపేట గ్రామానికి చెందిన రాజేష్ తన రెండేళ్ల కుమారుడు అభిదేవ్ చెవిటి, మూగ సమస్యతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో బాలుడికి చికిత్స చేయించడం కోసం తమ ఆర్థిక పరిస్థితి సరిపోవడం లేదని మాకు ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందించాలని బాలుడి కుటుంబ సభ్యులు వనపర్తి ఎమ్మెల్యే. తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.బాలుడి ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే.మేఘా రెడ్డి ప్రభుత్వం నుంచి రూ.7 లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసీని మంగళవారం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు అందజేశారు.కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తమ బిడ్డ ఆరోగ్య నిమిత్తం రూ. 7 లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మనాజిపేట మాజీ సర్పంచ్ సతీష్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**మాగనూర్ సూర్య న్యూస్ :** ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై అశోక్ బాబు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కానిస్టేబుల్ మల్లేష్, సాయి కుమార్ తెల్లవారుజామున 4 గంటలకు పెట్రోలింగ్ ,బ్లూ కోల్ట్ విధులు నిర్వహిస్తున్న సమయంలో మాగనూర్ శివారులోని నల్లగట్టు మారెమ్మ దేవాలయం సమీపంలో ఇసుకలోడుతో ట్రాక్టర్ కనిపించగా డ్రైవర్ ను అనుమతి పత్రాలు అడగగా ఎలాంటి పత్రాలు చూపించలేకపోడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. ట్రాక్టర్ ఓవర్ కొల్పూర్ ఈశ్వరయ్య, డ్రైవర్ కొల్పూర్ రాము, వ్యక్తులపై చట్టప్రకారం కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ బాబు తెలిపారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలించినట్లయితే వారిపై చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## రెడ్ల నిరసన దీక్షలో పాల్గొన్న జిల్లా నాయకులు

**గోపాలపేట సూర్య:** హైదరాబాదులో రెడ్ల సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘాలు తలపెట్టిన రెడ్ల నిరసన దీక్షకు రెడ్డి జాగృతి వనపర్తి జిల్లా అధ్యక్షులు రాకాసి అరవింద్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య గారి మోహన్ రెడ్డి దీక్షలో పాల్గొన్నారు రెడ్ల యొక్క ప్రధాన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 70 సంవత్సరాలుగా పాలకులు రెడ్లు ఉన్నారని చెప్పుకుంటే ఉపాధి హామీ పథకం 100 రోజుల కూలీపానికి రెడ్లు ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో లొంక శేషరెడ్డి మాధవరెడ్డి లక్ష్మారెడ్డి శేఖర్ రెడ్డి నరేందర్ రెడ్డి కౌశిక్ రెడ్డి నరేందర్ రెడ్డి తదితరులున్నారు.

# రైతులు పత్తిని మంచిగా ఆరబెట్టుకొని తేవాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** రైతులు పత్తిని మంచిగా అరబెట్టుకొని తేమశాతం 8 నుండి 12 వుంటే మద్దతు ధర లభిస్తుందని, రైతులు ఇట్టి విషయాన్ని గమనించి మిల్లుకు మద్దతు ధర లభించే విధంగా పత్తి విక్రయానికి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. పత్తి లూజ్‌గా ఎక్కువ మొత్తంలో తీసుకు రాకూడదని సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వి.సి.కాన్ఫరెన్స్ సమావేశ. మందిరంలో కాటన్ మిల్లు యజమానులు, సి.సి.ఐ అధికారులు, మార్కెటింగ్, పోలీస్,రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025-26 కాటన్ సీజన్ సంబంధించి %ూ1 ,ూ2, ూ%3 కింద విభజించబడిన కాటన్ మిల్లులు రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని మిల్లులు వెంటనే ప్రారంభించవలసినదిగా %జజ×% అధికారులకు సూచించారు. ఈ నెల 6న రాష్ట్ర జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ కొనుగోళ్ళు మూసివేయాలని పిలుపు నిచ్చిన నేపథ్యంలో మిల్లు యజమానులతో కలెక్టర్ ఈ సమావేశము ఏర్పాటు చేశారు. మిల్లులను మూయకూడదని, రైతులు తమ పత్తిని అమ్ముకొనులుకు ముందుగానే స్లాట్ బుక్ చేసుకున్నారని, వారికి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. జిల్లాలో (5) మిల్లులు ఉన్నాయని, వాటిలో నాలుగు ప్రారంభం అయినందున, మరి ఒక్క మిల్లు కూడా వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సి.సి.ఐ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం, ఆర్.డి.ఓ నవీన్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, మార్కెటింగ్ ఏ.డి.బాలమణి, సి.సి.ఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు, మార్కెట్ కమిటి కార్యదర్శులు పాల్గొన్నారు.

# అధ్వానంగా జక్లేర్ చెరువు కట్ట రహదారి

**- రోడ్డు మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం ఎందుకు?**

**- సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్**

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని జక్లేర్ చెరువు కట్టపై రహదారి అధ్వానంగా మారి ప్రయాణికులకు ప్రమాదభరితంగా మారిందని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి మరమ్మతులు చేపట్టడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం ఎందుకు చూపుతున్నారని మంగళవారం ఒక ప్రకటనలో ఆయన ప్రశ్నించారు. మహేష్‌గౌడ్ మాట్లాడుతూ ఈ రహదారి ద్వారా అనేక వాహనాలు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తున్నాయి. అంతర్రాష్ట్ర రహదారి నుంచి హైదరాబాద్, మక్తల్, రాయచూర్, ఆత్మకూర్, గద్వాల్, వనపర్తి, పెబ్బేర్, ఊట్కూర్, ధన్వాడ, పెద్దజట్రం, నారాయణపేట, గుర్మిట్కల్, యాదగిర్, మద్దూర్, కోస్గి, కొడంగల్ ప్రాంతాలకు వ్యాపారస్తులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు తరచూ ప్రయాణం చేస్తున్నారు. కానీ చెరువు కట్టపై రహదారి అడుగడుగునా గుంతలతో నిండిపోవడంతో ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది అని తెలిపారు. ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో రహదారి పూర్తిగా చెదిరిపోయిందని, వాహనదారులు ప్రాణభయంతో ప్రయాణం చేస్తున్నారని ఆయన వివరించారు. ఇటీవల రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడలో గుంతలు పడిన రహదారిని తప్పించబోయి టిప్పర్-బస్సు ఢీకొని 19 మంది మృతి చెందిన ఘటనను గుర్తుచేసి, ఇలాంటి దుర్ఘటనలు ఇక్కడ జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలి అని హెచ్చరించారు. మహేష్ గౌడ్ పేర్కొంటూ, మంత్రి ఇటీవల నర్వ మండలం, కాచువార్, ఎడవెల్లి ప్రాంతాల రహదారి మరమ్మతులకు నిధులు కేటాయించారు. మరి జక్లేర్ చెరువు కట్ట రహదారి మీదుగా ప్రయాణించే ప్రజలు ఏం పాపం చేశారు? అని ప్రశ్నించారు. తక్షణమే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపి రహదారిని మరమ్మతు చేయాలని కోరారు. లేనిపక్షంలో





పులిమామిడి, బిజ్వార్, జక్లేర్‌తోపాటు పరిసర గ్రామాల ప్రజలను సంఘటితం చేసి దశలవారీగా ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## నిర్ణీత తేమశాతంతో పత్తిని తీసుకురావాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్, సూర్యప్రతినిధి:** పత్తి రైతులు పత్తిని ఆరబెట్టుకుని నిర్ణీత తేమశాతం ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళవారం ఆమె మిడ్జిల్ మండలం రాణిపేట గ్రామంలో %వీ /ం% పద్మనాభ కాటన్ ఇండస్ట్రీస్ సిసిఐ ద్వారా ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరైన తేమ శాతం 8 నుండి 12 మధ్య వచ్చిన వెంటనే సి సి ఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయాలని కోరారు..పత్తిని ఓవర్ లోడ్ లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నార. మంచు కురుస్తున్నందున పత్తిని ఆరబెట్టుకొని పూర్తిగా ఎండిన తర్వాతే కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ పులి రాజు తదితరులు ఉన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757